## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!

సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

# జనసముద్రం న్యూస్

నిరంతర వార్తా ప్రవాహం

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి: 03 సంచిక : 47 గురువారం, మే 16, 2024 RNI NO: APTEL16151 పేజీలు : 8




## తెలంగాణలో బీజేపీకి బ్రహ్మాండమైన ఫలితాలు: కిషన్ రెడ్డి

న్యూఢిల్లీ: రిజర్వేషన్లపై కాంగ్రెస్ నేతలు దుష్ప్రచారం చేశారని మండిపడ్డారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి. రిజర్వేషన్లు రద్దు చేసే శక్తి ఎవరికీ లేదని తెలిపారు. తెలంగాణలో బీజేపీకి బ్రహ్మాండమైన ఫలితాలు రాబోతున్నాయని చెప్పారు. అందరినీ ఆశ్చర్యపరిచే ఫలితాలు ఉంటాయన్నారు. సీఎం రేవంత్ రెడ్డి తమపై దుష్ప్రచారం చేసినా, ప్రజలు బీజేపీని విశ్వసించారని పేర్కొన్నారు. మజ్లిస్ వ్యవహరించిన తీరు కూడా బీజేపీకి అనుకూలంగా మారిందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్, బీఆర్ఎస్‌కు ప్రత్యామ్నాయం బీజేపీ అవతరించనుందని అన్నారు కిషన్ రెడ్డి. రాష్ట్రంలో ఇచ్చిన ఏ హామీనీ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయట్లేదని విమర్శించారు. పెళ్లి చేసుకుంటే తులం బంగారం ఇస్తామన్నారు.. ఎవరికి ఇచ్చారని ప్రశ్నించారు. మహిళలకు ఆర్టీసీలో ఉచిత ప్రయాణం మినహా ఏ గ్యారంటీ అమలు కావడం లేదని దుయ్యబట్టారు. మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీకి చెల్లించాల్సిన బకాయిలు కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చెల్లించట్లేదని ధ్వజమెత్తారు. డిసెంబర్ 9న రైతు రుణమాఫీ చేస్తామని మాట తప్పారు, ఇప్పటికైనా సీఎం రేవంత్ రెడ్డి అబద్ధాలు మానుకోవాలని హితవు పలికారు. రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ గడ్డుకాలంలో ఉందన్నారు. అడుగడుగునా హామీలపై కాంగ్రెస్‌ను నిలదీస్తామని చెప్పారు. రేవంత్ పాలన మొదలుపెట్టకుండానే పరీక్ష అంటున్నారని, వచ్చే ఎన్నికల్లో వ్యతిరేక ఫలితాలు వస్తే రేవంత్ ఏం చేస్తారని ప్రశ్నించారు. రాష్ట్రంలో నిశ్శబ్ద విప్లవం వచ్చిందన్నారు.



# పంద్రాగస్టులోగా రుణమాఫీ చేసి తీరాల్సిందే

- అత్యధిక రుణాలిచ్చే బ్యాంకర్లతో సంప్రదించండి
- ఇతర రాష్ట్రాల విధానాలపై అధ్యయనం చేయండి
- ధాన్యం కొనుగోళ్లు సాఫీగా సాగేలా చూడండి
- అక్రమాలకు పాల్పడే మిల్లర్లపై ఉక్కుపాదం మోపండి
- అధికారులతో సమీక్షలో సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశం
- ఏపీతో విభజన సమస్యలను పరిష్కరించుకుందాం
- పెండింగ్ అంశాలన్నింటిపై నివేదిక ఇవ్వండి
- మంత్రులు, అధికారులతో భేటీలో ముఖ్యమంత్రి

హైదరాబాద్, మే 15 : ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15వ తేదీలోగా రైతు రుణమాఫీ చేసి తీరాల్సిందేనని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అధికారులతో అన్నారు. ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని వారిని ఆదేశించారు. రైతులను రుణ విముక్తులను చేయాలని రాష్ట్ర ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకున్నందున.. నిర్ణీత గడువులోగా నిధులను సమీకరించే ప్రయత్నాలు పూర్తి చేయాలన్నారు. ఇందుకోసం భారీ మొత్తంలో నిధులు ఇచ్చేందుకు ముందుకువచ్చే బ్యాంకర్లతో సంప్రదింపులు చేయాలని సూచించారు. రుణమాఫీకి సంబంధించి మహారాష్ట్ర, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో అనుసరించిన విధానాలను అధ్యయనం చేయాలని ఆదేశించారు. అవసరమైతే రైతుల సంక్షేమానికి ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేసి రుణమాఫీకి సరిపడే నిధులను సర్దుబాటు చేయాలని, ఎన్నికల కోడ్ ముగిసేలోపు ఈ నిధుల సమీకరణకు మార్గాలను అధ్యయనం చేయాలని అన్నారు. రూ.2 లక్షల రుణమాఫీకి సంబంధించి విధివిధానాలనూ రూపొందించాలని ఆదేశించారు. బుధవారం రైతు రుణమాఫీ, ధాన్యం కొనుగోళ్లపై సంబంధిత అధికారులతో సచివాలయంలో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. ?ధాన్యం కొనుగోళ్లలో వేగం పెంచాలని, దళారుల జోక్యం లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. వర్షాకాలం ప్రారంభానికి ముందే ధాన్యం కొనుగోలు ప్రక్రియను పూర్తి చేయాలని సూచించారు. తడిసిన ధాన్యం, తేమ విషయంలో రైతులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. రైతుల నుంచి పంటను కొని మిల్లింగ్ చేసి రేషన్ దుకాణాల్లో సన్నబియ్యం అందించేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. అక్రమాలకు పాల్పడే రైస్ మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించి పదేళ్లు పూర్తికావస్తున్నందున.. ఆంధ్రప్రదేశ్‌తో విభజన సమస్యలన్నింటినీ పరిష్కరించుకుందామని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. బుధవారం మంత్రులు ఉత్తమ్ కుమార్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, వివిధ శాఖల ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి సచివాలయంలో సమావేశమై ఈ అంశంపై చర్చించారు. విభజన చట్టంలోని షెడ్యూలు 9, షెడ్యూలు 10లో ఉన్న కార్పొరేషన్లకు సంబంధించిన ఆస్తులు, అప్పుల పంపిణీ ఇంకా పూర్తి కాకపోవడం, పలు అంశాలపై రెండు రాష్ట్రాల మధ్య ఏకాభిప్రాయం కుదరని నేపథ్యంలో ఇప్పటివరకు చేసిన ప్రయత్నాలపై ముఖ్యమంత్రి అధికారులను అడిగి తెలుసుకున్నారు. తదుపరి చేపట్టాల్సిన కార్యాచరణపై చర్చించారు. రెండు రాష్ట్రాలు పరిష్కరించుకు నేందుకు వీలున్న ఉద్యోగుల బదిలీల వంటి అంశాలను పూర్తి చేయాలని ఆదేశించారు. రెండు రాష్ట్రాల మధ్య సయోధ్య కుదిరిన వాటిని పరిష్కరించుకోవాలని, పీటముడి పడిన అంశాలపై తెలంగాణ ప్రయోజనాలను కాపాడేలా కార్యాచరణ చేపట్టాలని అన్నారు.



## కాంగ్రెస్ రైతు వ్యతిరేక చర్యలు.. రాష్ట్రవ్యాప్త నిరసనకు కేసీఆర్ పిలుపు

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా గురువారం రాష్ట్రవ్యాప్త నిరసనకు బీఆర్ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్ పిలుపునిచ్చారు. పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తెల్లారే వరి ధాన్యానికి క్వింటాలుకు 500 రూపాయల బోనస్ చెల్లిస్తానని ప్రకటించిన కాంగ్రెస్ ప్రభుత్వం, ముఖ్యమంత్రి..ఇప్పుడు సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం రాష్ట్ర రైతాంగాన్ని మరోసారి వంచించడం,మోసం చేయడం, దగా చేయడమేనని మండిపడ్డారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వ రైతువ్యతిరేక విధానాలను కేసీఆర్ ఖండించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో 90శాతం రైతులు దొడ్డు వడ్లనే పండిస్తారని, ఈ విషయం తెలిసి రాష్ట్ర ప్రభుత్వం ఇట్లా ఎలాప్రకటిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సన్న వడ్లకు మాత్రమే బోనస్ ఇస్తామనడం ద్వారా తెలంగాణ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి వచించిందని మండిపడ్డారు. ఓట్లు డబ్బాలో పడంగనే కాంగ్రెస్ వాళ్లకు రైతుల అవసరం తీరిందని, అందుకే నాలిక మడతేసి ఎప్పటి మాదిరిగానే నయవంచనకు పూనుకున్నారని విమర్శించారు. ఇదే సన్న వడ్లకు మాత్రమే అనే మాట ఎన్నికలకు ముందు గనుక చెప్పింటే కాంగ్రెస్ పార్టీని రైతులు తుక్కుతుక్కు చేసేవాళ్లు. ఇప్పటికీ ప్రజలు ఆగ్రహంతోనే ఉన్నారన్నారు. 'రైతుబంధు ఇవ్వకుండ , రైతు భరోసా ఇయ్యకుండా రైతాంగాన్ని అన్నిరకాలుగా కాంగ్రెస్ పార్టీ మోసం చేస్తుంది. అందుకే రైతాంగ హక్కులను హామీలను సాధించేందుకే బీఆర్ఎస్ రాష్ట్రవ్యాప్తంగా నిరసన చేపట్టింది బీఆర్ఎస్ కార్యకర్తలు రైతులపక్షాన నిలబడి కొట్లాడాలి. ఇప్పటికీ కొనుగోలు కేంద్రాల్లో వడ్లను కొనడానికి నిర్లక్ష్యం వహిస్తూ రైతులను కాంగ్రెస్ ప్రభుత్వం ఏడిపిస్తూ గోస పుచ్చుకుంటున్నది. రాష్ట్ర రైతాంగానికి భరోసా కల్పించే దిశగా నిరసన కార్యక్రమాలతో పాటు ప్రతిరోజూ వడ్ల కల్లాలకాడికి బీఆర్ఎస్ శ్రేణులు వెళ్లాలి. వారికి అండగా నిలవాలి. రైతుల హక్కులను కాపాడేందుకు వారికి అండగా నిలిచేందుకు బీఆర్ఎస్ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుంది' అని అధినేత కేసీఆర్ పేర్కొన్నారు.

## ఏపీలో హింసాత్మక ఘటనలపై ఈసీ సీరియస్..!

### రాష్ట్రంలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై వివరణ కోరిన ఈసీ




ఏపీలో పోలింగ్ తర్వాత పలు చోట్ల చోటుచేసుకున్న హింసాత్మక సంఘటనలపై కేంద్ర ఎన్నికల సంఘం (ఈసీఐ) తీవ్రంగా స్పందించింది . ఈ సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి జవహర్‌రెడ్డి, రాష్ట్ర డీజీపీ హరీష్‌కుమార్ గుప్తాకు సమన్లు జారీ చేసింది. ఏపీలో పోలింగ్ తర్వాత చోటుచేసుకున్న హింసాత్మక ఘటనలపై వివరణ కోరింది. వ్యక్తిగతంగా ఎన్నికల సంఘం ముందు హాజరై వివరణ ఇవ్వాలని సీఎస్, డీజీపీకి ఆదేశించింది. పల్నాడు, చంద్రగిరి, తిరుపతి, తాడిపత్రి, నంద్యాల జిల్లాలో జరిగిన హింసను ఎందుకు కంట్రోల్ చేయలేకపోయారని ప్రశ్నిస్తూ వ్యక్తిగతంగా ఢిల్లీకి వచ్చి వివరణ ఇవ్వాలని ఆదేశించింది. పోలింగ్ జరిగి రెండు రోజులు కావస్తున్నా రాష్ట్రంలో జరుగుతున్న హింసాత్మక ఘటనలు, అల్లర్లు అదుపులోకి తీసుకురాకపోవడంపై ఆగ్రహం వ్యక్తం చేసింది. దీంతో గురువారం వారిద్దరు ఢిల్లీకి వెళ్లనున్నారని తెలుస్తోంది. ఈసీకి వాస్తవ పరిస్థితులు వివరించనున్నారు.

## జేసీ ప్రభాకర్‌రెడ్డికి అస్వస్థత

### ::: హైదరాబాద్‌లో చికిత్స



టీడీపీ సీనియర్ నేత, తాడిపత్రి మున్సిపల్ ఛైర్మన్ జేసీ ప్రభాకర్ రెడ్డి అస్వస్థతకు గురయ్యారు. గత మూడు రోజులుగా తాడిపత్రిలో హింసాత్మక ఘటనలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ ఘటనల నేపథ్యంలో ఆందోళనకారులను చెదరగొట్టేందుకు పోలీసులు బాష్పవాయువు ప్రయోగించారు. దీని ప్రభావంతో జేసీ అస్వస్థతకు గురయ్యారు. బాష్పవాయువు కారణంగా ఆయనకు ఊపిరితిత్తుల్లో ఇన్ఫెక్షన్ వచ్చింది. ప్రస్తుతం ఆయన హైదరాబాద్ లోని కిమ్స్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ విషయాన్ని ఆయన కుమారుడు అస్మిత్ రెడ్డి తెలిపారు. చికిత్స పొందుతున్న తన తండ్రిని చూసేందుకు ఎవరూ రావద్దని కార్యకర్తలను ఆయన కోరారు. మరోవైపు, వైద్య పరీక్షలు పూర్తయిన తర్వాత హెల్త్ బులెటిన్ విడుదల చేస్తామని కిమ్స్ డాక్టర్లు తెలిపారు.



## పల్నాడు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం

### టిప్పర్‌ను ఢీకొట్టిన ట్రావెల్స్ బస్సు చిన్నారి సహా ఆరుగురు సజీవ దహనం

బాపట్ల : రెండు గంటల ముందు వరకూ అమ్మమ్మ, తాతయ్యకు కబుర్లు చెబుతూ ఆడుకుంది ఆ పాప..! ఆ బుజ్జిబుజ్జి మాటలకు మురిసిపోతూ మెల్లిగా మనవరాలితో కలిసి నిద్రలోకి జారుకున్నారు ఆ పెద్దవాళ్లు. హైదరాబాద్‌లో సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తూ ఓటేయడానికి వచ్చిన ఓ యువకుడు అప్పుడే అమ్మానాన్నతో మాట్లాడి రెప్పవాల్చారు.... పిల్లల చదువుల కోసం హైదరాబాద్‌లో ఉంటూ ఓటేయడానికి స్వగ్రామానికి వచ్చి తిరుగు ప్రయాణమైన వ్యక్తి మరొకరు.... ఇలా ఆ బస్సులో దాదాపుగా అందరూ ఓటేయడానికి సొంతూరికొచ్చి హైదరాబాద్‌కు తిరుగుపయనమైన వారే. మంగళవారం రాత్రి 44 మందితో బాపట్ల జిల్లా చినగంజాం నుంచి చిలకలూరిపేట మీదుగా హైదరాబాద్ బయల్దేరిన ఓ ప్రైవేటు ట్రావెల్ బస్సు అర్ధరాత్రి దాటాక 1:30 సమయంలో ఘోర ప్రమాదానికి గురైంది. పల్నాడు జిల్లాలోని అన్నంబట్ల వారిపాలెం-పసుమర్రు గ్రామాల మధ్య ఈవూరివారిపాలెం రోడ్డు వద్దకు రాగానే కంకర లోడుతో వేగంగా వస్తున్న టిప్పర్‌ను ఢీకొట్టింది. ప్రమాద ధాటికి టిప్పర్ ఆయిల్ ట్యాంకర్ పగలడంతో రెప్పపాటులోనే మంటలు వ్యాపించాయి. గాఢనిద్రలో ఉన్న ప్రయాణికులు ఏం జరిగిందో అర్థంకాక పెద్దఎత్తున హాహాకారాలు పెట్టారు.

# అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశ వర్కర్స్ కి టిఎ,డిఎల్ ఇవ్వాలని కలెక్టర్ వినతి పత్రం





జనసముద్రం న్యూస్ కరీంనగర్ మే 15: రిపోర్టర్ సతీష్ పల్లె: 2024 అసెంబ్లీ పార్లమెంట్ ఎన్నికల విధులు నిర్వహించిన ఆశా వర్కర్స్ కి టి ఏ డి ఏ లు ఇవ్వాలని బుధవారం రోజు కరీంనగర్ కలెక్టర్ కార్యాలయంలో డిస్ట్రిక్ట్ రెవెన్యూ అధికారి పవన్ కుమార్ గారికి తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేయడం జరిగింది..ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఎడ్ల రమేష్ మాట్లాడుతూ ఆశా వర్కర్స్ ని సొంత గ్రామంలో తన పోలింగ్ బూత్ పరిధిలో డ్యూటీ వేయాలి.. తమతో ఎలక్షన్ డ్యూటీ ఆశ వర్కర్స్ మినహా మిగిలిన ప్రతి ఒక్కరికి పోలింగ్ రోజు టి ఏ డి ఏ లు ఇచ్చారు తమ గ్రామంలో కాకుండా అవసరాల నిమిత్తం పక్కన పట్టణాలకు గ్రామాల్లో ఎలక్షన్ డ్యూటీ వేసి చేతులు దులుపుకున్నారు ఎన్నికల కోసం తమ చేతిలో నుండి ఆటో కిరాయిలు టిఫిన్ భోజనం ఖర్చులు పెట్టుకున్నారు ఒక్కొక్కరికి 500 రూపాయలు ఖర్చవుతుంది ఈ విషయం రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ కమిషనర్ గారికి వినతిపత్రం ఇస్తే నేమ్ ఆశా వర్కర్స్ కి టిఏడి అని ఇచ్చాం జిల్లాలో ఎలక్షన్ కమిషన్ అధికారికి లెటర్ ఇవ్వండి అని చెప్పారు అందులో భాగంగా బుధవారం రోజు జిల్లా ఎన్నికల అధికారి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది పక్క జిల్లాలు జగిత్యాల సిరిసిల్ల జిల్లాలలో డి ఎ డి ఎల్ ఇచ్చారు అదే ఇక్కడ ఇవ్వలేదు ఈ జిల్లా అధికారుల పనిలో లోపం ఇవ్వనిచో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. రాబోయే ఎన్నికల్లో డ్యూటీలు బంద్ చేస్తామని తెలియజేశారు.కాబట్టి వెంటనే టిఏడిఎల్ ఇవ్వాలని కోరారు.. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి పున్నం రవి, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా నాయకులు సరిత, వెంకటలక్ష్మి ,అంజలి ,ప్రియాంక, జీవ లక్ష్మి,భాగ్య లక్ష్మి,శోభ తదితరులు పాల్గొన్నారు

## బండి సంజయ్ గెలుపు కోసం సహకరించిన ప్రతి కార్యకర్తకు ధన్యవాదాలు



జనసముద్రం న్యూస్ హుజురాబాద్ మే 15బీ పార్లమెంట్ ఎన్నికల్లో కరీంనగర్ బిజెపి ఎంపీ అభ్యర్థి బండి సంజయ్ గెలుపు కొరకు నాతోపాటు కష్టపడ్డ ప్రతి కార్యకర్తకు కృతజ్ఞతలు తెలుపుతున్నట్లు హుజురాబాద్ మండల బిజెపి అధ్యక్షుడు గంగిశెట్టి రాజు ఒక ప్రకటనలో తెలిపారు.. పార్లమెంట్ ఎన్నికల నోటిఫికేషన్ వచ్చినప్పటినుండి అభ్యర్థి గెలుపు కొరకు కష్టపడి పనిచేసిన ప్రతి కార్యకర్తకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నానని భవిష్యత్తులో బండి సంజయ్ గెలిచిన తర్వాత కష్టపడ్డ ఒక్కరికి పార్టీలో తగిన గుర్తింపు లభిస్తుందని ఆయన అన్నారు.. బండి సంజయ్ గెలుపు కొరకు ఎంతో సమన్వయం పాటించి తమ అమూల్యమైన ఓటు వేసిన మండల ప్రజలందరికీ కూడా ఆయన ప్రత్యేక అభినందనలు తెలిపారు.. మీ సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఈ విధంగా ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని రాజు తెలిపారు..

## న్యాయవాదుల సంక్షేమానికి 100 కోట్లు కేటాయించిన



జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 మే రాష్ట్ర ప్రభుత్వం.తెలంగాణ రాష్ట్ర న్యాయ వాదుల సంక్షేమానికి రూ: 100 కోట్లు కేటా యించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించినందుకు తెలం గాణ రాష్ట్ర మహిళా సీనియర్ సామాజిక కార్యకర్త రాం. పద్మ మాట్లాడుతూ ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలిపారు.త్వరలోనే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసే అవకాశం ఉందన్నారు.న్యాయవాదుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనడానికి నిదర్శనం ఇదేనని రాం. పద్మ స్పష్టం చేశారు. మహిళలు కూడా న్యాయవాద వృత్తి పట్ల ఆసక్తి కనబరుస్తున్నారు.న్యాయవాది వృత్తి చాలా విశిష్టతతో కూడుకున్నది. చాలా మంది నిరుద్యోగులు ఈ న్యాయవాది వృత్తి పట్ల మొగ్గు చూపుతున్నారు. న్యాయవాది వృత్తి ఇతర సంప్రదాయ వృత్తుల్లాంటిది కాదని, న్యాయవాద వృత్తిని ప్రశంసిస్తూ ఇటీవల సుప్రీంకోర్టు తమదైన శైలిలో అభిప్రాయం వ్యక్తం చేసిన విషయం విధితమే.న్యాయ వ్యవస్థ పట్ల ప్రజలకు ఎంతో విశ్వాసం ఉందని తెలిపింది.న్యాయవాదులు కూడా న్యాయవ్యవస్థలో భాగమేనని వివరించింది.న్యాయ వ్యవస్థను, స్వతంత్రను కాపాడడంలో కూడా న్యాయవాదులు కీలక పాత్ర పోషిస్తున్నారని ధర్మాసనం పేర్కొంది. లాయర్లు అందించే సేవలు వ్యక్తిగత సేవల కిందికి వస్తాయని పేర్కొంది.లాయర్ల సేవలు పొందడం ఒక కాంట్రాక్టు లాంటిదేనని ఉద్ఘాటించింది. సర్వీస్ నిర్వచనం నుంచి లాయర్లకు మినహాయింపు ఉందని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది.



## క్రీడాకారులకు క్రికెట్ కిట్ పంపిణీ

జనసముద్రం న్యూస్ మే 15:డిండి:-

ఎన్ఎస్యుఐ రాష్ట్ర కార్యదర్శి పున్న దినేష్ ఆద్వర్యంలో నల్లగొండ జిల్లా డిండి మండలం గోనబోయినపల్లి గ్రామంలో గ్రామ క్రీడాకారులకు బుధవారం క్రికెట్ కిట్ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా డిండి మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ బద్దెల శ్రీనివాస్ యాదవ్,డిండి మాజీ ఉప సర్పంచ్ నూకం వెంకటేష్,ఎస్సీ సెల్ అద్యక్షులు అవుట మల్లేష్ హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్ఎస్యుఐ ఆద్వర్యంలో ఇలాంటి సామాజిక కార్యక్రమాలు చేయడం చాలా అభినందనీయం అని,యువత క్రీడల్లో రాణించాలని అభిప్రాయ పడ్డారు.ఈ కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ నల్లగొండ జిల్లా కార్యదర్శి పెరుమాళ్ళ అనిల్ కుమార్,యువజన కాంగ్రెస్ మండల నాయకులు దామోదర్, ఏఐఎస్ఎఫ్ నాయకులు ప్రేమ్ కుమార్,హుస్సేన్, ఫసీన్,అరవింద్,అమృత్ అజేష్,వరిమల్ల మల్లేష్,కొప్పు బాలకృష్ణ,మేడమోని శ్రీశైలం, బరపటి వెంకటయ్య,నక్క సత్యనారాయణ,శ్రీపతి పుల్లయ్య, ఇమ్మడి చెన్నయ్య,బర్పటి నరహరి,ఉరుకుంద కృష్ణాజి, మద్దెల దామోదర్,దొడ్డి ఆంజనేయులు,పెరుమాళ్ళ కిషోర్,కలుముల ప్రశాంత్, ముద్దమల్ల మధు,ముద్దమల్ల అనిల్,సిగ దున్న గణేష్, మాడుగుల రామకృష్ణ,అనిల్ గంధం సందీప్,బద్దెల అనిల్ పాల్గొన్నారు.




## సుఖదేవ్ థాపర్ త్యాగం చిరస్మరణీయం

### -డాక్టర్ నాగరాజు నేతాజీ సేవాసమితి అధ్యక్షుడు

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15బ్రిటిష్ పాలనకు వ్యతిరేకంగా భారత దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడి ఉరి కంభాన్ని ఎక్కిన సుఖధేవ్ థాపర్ చిరస్మరణీయుడు అని నేతాజీ సేవా సమితి అధ్యక్షుడు డాక్టర్ నాగరాజు అన్నారు. బుధవారం మహబూబాబాద్ లో భరతమాత వీరకిషోరం షహీద్ సుఖదేవ్ థాపర్ 117వ జయంతి పట్టణంలోని రామకృష్ణ హాస్పిటల్ సమీపంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సుఖదేవ్ చిత్రపటానికి ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంకోసం తమ అమూల్యమైన ప్రాణాలను త్యాగం చేసిన భగత్ సింగ్, రాజ్ గురు, సుఖదేవ్ థాపర్ వంటి వీరుల స్ఫూర్తితో భారతీయులంతా దేశభక్తి జాతీయ భావాలతో సనాతన ధర్మాన్ని, సంస్కృతీ సాంప్రదాయాలు కాపాడుకొనేందుకు ఐక్యంగా ఉండాలని కోరారు. నేతాజీ సేవా సమితి ప్రధాన కార్యదర్శి లక్ష్మణ్ జీ సందేశం ఇచ్చారుఈ కార్యక్రమంలో నిర్వాహక కార్యదర్శి కుదురు పాక వివేక్, బోనగిరి లక్ష్మీనారాయణ, ఆకారపు విశ్వనాదం, భారత్ వికాస్ పరిషత్ సభ్యులు వివి నాగేందర్, ముదిగొండ విశ్వనాదం, జయ ప్రకాష్ లోయా, సాము శ్రీనివాస్, మాస్టర్ ప్రజ్వల్, పాల్గొన్నారు

## రైతులు పండించిన ధాన్యం కొనుగోలును వేగవంతం చేయాలి

### -క్వింటాకు రూ.500 బోనస్ ఇవ్వాలి:సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్



యాదాద్రి భువనగిరి జిల్లా మే.15, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్:-రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు వెంటనే వేగవంతం చేయాలని సిపిఐ ఎం పార్టీ మండల కార్యదర్శి గాడి శ్రీనివాసు అన్నారు.బీబీనగర్ మండల పరిధిలోని వెంకిర్యాల పల్లెగూడెం గ్రామంలో పిఎసిఎస్ మార్కెట్ యార్డును సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో బుధవారం రోజున పరిశీలించడం జరిగింది మండలంలోని రైతులు పండించిన వరి ధాన్యం తూకం వేయకుండా రెండు నెలలుగా కడుస్తున్న ధాన్యం కొనుగోలు పూర్తి చేయకపోవడం అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారు.వెంటనే దాన్యం కొనుగోలు వేగవంత చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి గాడి శ్రీనివాస్ పాల్గొని మాట్లాడుతూ అధికార యంత్రాంగం నిర్లక్ష్యం విడనాడాలని మార్కెట్లో ధాన్యం పోసి రెండు నెలలు గడుస్తున్నా ఇప్పటికి 50% దాన్యం కొనుగోలు పూర్తి చేయక పోవడం దారుణం అన్నారు మండల వ్యాప్తంగా రాశులు పోసి కొనుగోలు చేయకుండా నిలువ ఉన్నాయి. వానకు నాని ఎండకు ఎండి పోతున్నాయన్నారు దిక్కుతోచని స్థితిలో రైతాంగం ఉందన్నారు నెలల తరబడి రైతులు రాశులు కావాలి కాపల కాయాల్సి వస్తుందన్నారు. దీంతో పట్టాల కిరాయి అధిక ఆర్థిక భారం అవుతుందన్నారు.ఇప్పటికే వానాకాలం సీజన్ ప్రారంభమై దున్నకాలు సాగుతున్నాయి రెండు రోజుల్లో ధాన్యం కొనుగోలు వేగవంతం చేయకపోతే పార్టీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలు చేయాల్సి వస్తుందని హెచ్చరించారు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం రాజకీయాలు ఆపి రైతుల పక్షాన నిలబడాలని అదేవిధంగా ఈ సీజన్లోని రైతు భరోసా కింద క్వింటాకు రూ.500 బోనస్ కల్పించి ఇచ్చిన హామీ నిలబెట్టుకోవాలని అన్నారు వెంటనే రైతులు పండించిన పంట కళ్ళలో నిలువ ఉన్న ధాన్యాన్ని వెంటనే తూకం వేసి ధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఎం మండల నాయకులు బండారు శ్రీరాములు,మంద యాదగిరి,ఆకుల నరసింహ,నక్కిర్తి అశోక్,నకిర్త నరసింహ,తలారి బుచ్చమ్మ,ఆకుల శ్రీనివాస్,చింతగింది బుచ్చయ్య,బచ్చి గళ్ళ గౌరమ్మ తదితరులు పాల్గొన్నారు

## చేవెళ్ల పార్లమెంట్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపు కై అలుపెరగకుండా శ్రమించిన బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు అభినందనలు తెలిపిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

**పార్లమెంట్ ఎన్నికలు ముగిసిన తదనంతరం మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్ మరియు అధ్యక్షులు శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు ,కార్యకర్తలు ,అభిమానులు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగినది.ఈ సందర్భంగా బీఆర్ఎస్ పార్టీ శ్రేణులను అభినదించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ**



శేరిలింగంపల్లి నియోజకవర్గం మే 15 జనసముద్రం న్యూస్ ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంతో అత్యంత కీలకమైన ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించుకున్న నియోజకవర్గ ఓటర్లతో పాటు బీఆర్ఎస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు,కార్యకర్తలకు బీఆర్ఎస్ అభిమానులకు ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసిన స్వల్ప కాలంలోనే పార్లమెంటు ఎన్నికలు వచ్చినప్పటికీ తనకు అఖండ మెజార్టీ అందించటమే కాకుండా బీఆర్ఎస్ చేవెళ్ల అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ గెలుపుకోసం నియోజకవర్గంలో పార్టీ శ్రేణులు తామే అభ్యర్థిలా భావించి అలుపెరగకుండా శ్రమించారని ఎమ్మెల్యే గాంధీ అభినందించారు. రాజకీయ పరంగా ఎన్నో పరిణామాలు చోటు చేసుకున్నా నిజమైన నిఖార్సయిన గులాబీ శ్రేణులెవరూ ఆత్మస్థైర్యం కోల్పోకుండా ప్రజా క్షేత్రంలో నిలబడి అవిరళ, నిర్విరామంగా కృషి చేసారన్నారు. పదేండ్ల కాలంలో తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ప్రతి గడపకు తీసుకెళ్లటంలో, ఓటర్లను చైతన్య పరచటంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణుల కృషి స్ఫూర్తి దాయకమని ఎమ్మెల్యే గాంధీ పేర్కొన్నారు. కార్యకర్తలే ఎప్పటికయినా పార్టీకి బలమని బలగమని గులాబీ సైనికులు ఈ ఎన్నికల ద్వారా మరోసారి నిరూపించారని ఈ సందర్భంగా నియోజకవర్గ, డివిజన్, కాలనీ , బూత్ స్థాయి నేతలు, మహిళా కార్యకర్తలకు ఎమ్మెల్యే గాంధీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మున్ముందు ఎన్నికలలోనూ ఇదే స్ఫూర్తిని చాటాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ మాదాపూర్ డివిజన్ అధ్యక్షులు ఎర్రగుండ్ల శ్రీనివాస్ యాదవ్, ఉపాధ్యక్షులు మియన్ పటేల్, శేరిలింగంపల్లి మండల్ మైనారిటీ ఉపాధ్యక్షులు సలీం ఖాన్,అధ్యక్షులు సయ్యద్ బాబు మియా, డివిజన్ సోషల్ మీడియా ఉపాధ్యక్షులు ఠాకూర్ అరవింద్ సింగ్, డివిజన్ యూత్ అధ్యక్షులు షేక్ ఖాజా, బిఆర్ఎస్ పార్టీ ఆదిత్య నగర్ బస్తీ జనరల్ సెక్రెటరీ మహమ్మద్,ఆదిత్య నగర్ బస్తీ యూత్ ఉపాధ్యక్షులు షేక్ ఇమ్రాన్, ఆదిత్య నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు మొహమ్మద్ ఖాసీం మరియు బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు చిన్న మధుసూదన్ రెడ్డి, మామిడల రాజయ్య, లియకత్, బాబు మియా, రాజయ్య , అజీముల్లా ఖాన్,షేక్ సలీమ్, రహమతుల్లా ఖాన్, మున్నా ఖాన్, నవాబ్, మొహమ్మద్ అమీర్, సయీద్, నవీద్, స్నేహ, నవమి, పర్వీన్, మరియు పాల్గొన్నారు.

## పాపన్నపేట మండలపరిధిలోనిపలుగ్రామాల్లో పలు పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలు ప్రమాదకరంగా పొంచిఉన్నాయి





దీంతో రైతులు భయాందోళనకు గురవుతున్నారు. వేములవాడ పట్టణ శివారులోని పలు పంట పొలాల్లో గత కొన్ని రోజులుగా హై టెన్షన్ విద్యుత్ తీగలు వేలాడుతున్నాయి. పలుమార్లు విద్యుత్ సిబ్బంది దృష్టికి తీసుకువచ్చినా పట్టించుకోలేదని స్థానికులు తెలిపారు. ఎలాంటి ప్రమాదాలు జరగక ముందే వెంటనే విద్యుత్ అధికారులు స్పందించి సమస్యను పరిష్కరించాలని రైతులు కోరుతున్నారు. ఈ సమస్యలు తమ దృష్టికి వచ్చాయని, త్వరలోనే పరిష్కరిస్తామని తెలిపారు. పట్టణంలోని ఇనుప స్తంభాలను గుర్తించామని, అక్కడక్కడ శిథిలావస్థలో ఉన్న విద్యుత్ స్తంభాలను తీసివేసి నూతన విద్యుత్ స్తంభాలను సైతం వేస్తున్నట్లు తెలిపారు. పాపన్నపేట మండలపరిది లోని గ్రామాలలో ఎక్కడైనా విద్యుత్ సమస్యలు ఉంటే ప్రజలు నేరుగా విద్యుత్ సిబ్బందికి సమాచారం అందించాలనిపాపన్నపేట ఏఈ సూచించారు. ఏమైనా విద్యుత్ సమస్యలు ఉంటే విద్యుత్అధికారులకు సమాచారం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఇప్పటికే గుర్తించిన ప్రదేశాల్లో నూతన విద్యుత్ స్తంభాలు అమర్చినట్లు పేర్కొన్నారు. పంట పొలాల్లో తీగల గురించి రైతులు ఆందోళన చెందవద్దని త్వరితగతిన పంట పొలాల్లో విద్యుత్ స్తంభాలకు మరమ్మతులు చేయిస్తామని, పూర్తిగా శిథిలావస్థకు స్తంభాలు చేరుకుంటే నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేస్తామనితెలపారు వర్షాకాలం నేపథ్యంలో ఇనుప స్తంభాలు తాక వద్దని విద్యుత్ స్తంభాలకు దూరంగా ఉండాలని ప్రజలకు సూచించారు. విద్యుత్ సంబంధించిన ఏ చిన్న సమస్య ఉన్న విద్యుత్ అధికారులకు సమాచారం ఇవ్వాలని, విద్యుత్ సమస్యల పరిష్కారం కోసమే తాము ఉన్నట్లు ఏఈ వెల్లడించారు. ఇప్పటికే పట్టణంలోని వార్డులలో లూజ్ లైన్స్ సరి చేసి, నూతన విద్యుత్ స్తంభాలను ఏర్పాటు చేసినట్లు మీడియాకు వెల్లడించారు. సెస్ సిబ్బంది ఎప్పటికప్పుడు విద్యుత్ సమస్యల పరిష్కారం కోసం పనిచేస్తున్నారని పేర్కొన్నారు.

# లబ్ధిదారులకు డబల్ బెడ్ రూమ్ కేటాయించాలి మౌలిక సదుపాయాలు కల్పించాలి

**-ప్రభుత్వం స్పందించకపోతే మేమే గృహప్రవేశం చేయిస్తాం:సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్**



యాదాద్రి భువనగిరి జిల్లా మే.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని సింగన్నగూడెం వద్ద 2015లో శంకుస్థాపన చేసి నిర్మించిన 565 డబల్ బెడ్ రూమ్ లను వెంటనే లబ్ధిదారులకు కేటాయించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి ఎం డి జహంగీర్ డిమాండ్ చేశారు.బుధవారం సింగన్నగూడెం లోని డబల్ బెడ్ రూమ్ లను పరిశీలించి పనుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం పట్ల అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా జహంగీర్ మాట్లాడారు.గత బిఆర్ఎస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేసిందన్నారు.ఓట్ల రాజకీయాలతో వారికి పట్టాలు ఇచ్చిన ఇండ్లు కేటాయించలేదన్నారు.కోట్ల రూపాయల సంపదతో నిర్మించిన డబల్ బెడ్ రూమ్ వినియోగం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తపరిచారు. త్రాగునీరు డ్రైనేజీ ఇతర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు అందజేయాలన్నారు.డబల్ బెడ్ రూమ్ ల వద్ద రక్షణ లేకపోవడంతో ఆ ఇంటి కిటికీలను డోర్లను దొంగలు ఎత్తుకు పతున్నారని తెలిపారు.అసాంఘిక కార్యకలాపాలు జరుగుతున్నాయని వీటిని అరికట్టాలన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు అవుతున్న స్థానిక ఎమ్మెల్యే ప్రభుత్వ అధికారులు నామమాత్రంగా పరిశీలించారని తప్ప పరిష్కరించలేదన్నారు.డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులను ఐక్యం చేసి నిరసన తెలుపడంతో పాటు ఆ గదులను వాటికి పట్టాల ప్రకారం కేటాయించి గృహప్రవేశం చేయిస్తామని హెచ్చరించారు.దీంతో సంపద నష్టపోకుండా ఉండడమే కాకుండా వినియోగంలోకి వస్తుందని జహంగీర్ తెలిపారు.సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నరసింహ,బట్టుపల్లి అనురాధలు మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ కాలనీకి ప్రభుత్వం నుండి వెంటనే నిధులు కేటాయించి డ్రైనేజీ తాగునీరు ఏర్పాటు చేయించాలన్నారు.చేసిన వెంటనే లబ్ధిదారులకు ఇండ్లను కేటాయించాలన్నారు.లబ్ధిదారుల కేటాయించకపోతే తమ పార్టీ ఆధ్వర్యంలో వారికి కేటాయించి గృహప్రవేశం చేయిస్తామని తెలిపారు. ఇప్పటికైనా ప్రభుత్వము ఎమ్మెల్యేలు ఈ విషయంపై స్పందించి సమస్యను పరిష్కరించాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు దాసరి పాండు సిపిఎం పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ,మండల కార్యదర్శి దయ్యాల నరసింహ,నాయకులు బందెల ఎల్లయ్య,అన్నంపట్ల కృష్ణ,చింతల శివ పాల్గొన్నారు.

# టాస్క్ బేస్డ్ మరియు ఆన్లైన్ జాబ్ పేరుతో జరిగే సైబర్ నేరాలపై అప్రమతంగా ఉండండి. ఎస్పీ సుధీర్ రాంనాధ్ కేకన్.ఐపీఎస్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి దొంత పురుషోత్తం జన సముద్రం న్యూస్ మే 15 మహబూబాబాద్ జిల్లాలోని ఒక మండలంలోని ఒక వ్యక్తికి తెలియని నెంబర్ నుంచి అమ్మాయి డిపి తో పార్ట్ టైం జాబ్ కావాలా అనే మెసేజ్ వచ్చింది. దానికి బాధితుడు సరే అని మెసేజ్ పెట్టగా, నేరస్తులు ఒక యూట్యూబ్ వీడియో లింక్ పెట్టి దాన్ని లైక్ అండ్ షేర్ చేసి దానికి సంబంధించిన స్క్రీన్ షాట్ ను తనకు పెట్టమని చెప్పగా బాధితుడు ఆ విధంగా చేశాడు. ఇలా మూడుసార్లు మూడు టాస్కులు చేయగా మూడు టాస్కులకు గాను 150 రూపాయలకు సంబంధించిన విత్ డ్రా కోడును మరియు దాన్ని విత్డ్రా చేసుకొనుటకు ఒక టెలిగ్రామ్ ప్రొఫైల్ లింక్ ని పంపించి ఆ వ్యక్తిని కాంటాక్ట్ అవ్వమని చెప్పగా, బాధితుడు ఆ లింకును క్లిక్ చేసి టెలిగ్రామ్ గ్రూప్ లోని ఒక లేడీ ని కాంటాక్ట్ అయ్యి, తన విత్డ్రా కోడును తెలుపుగా ఆమె బాధితుడు యొక్క వ్యక్తిగత వివరాలు తెలుసుకొని 150 రూపాయలని బాధితులు ఎకౌంట్కి పంపించింది.తర్వాత బాధితుడును ఒక టెలిగ్రామ్ గ్రూపులో యాడ్ చేసినారు. . ఈ విధంగా టాస్కులను బాధితుడు చేత చేయిస్తూ ప్రతి మూడు టాస్కులకు గాను 150 రూపాయలను పంపించి బాధితుని నమ్మించారు. ఇలా అతను చేత టాస్క్ లు చేయిస్తూ ఒక టాస్క్ లో మీరు కొంత మొత్తంలో డబ్బును ఇన్వెస్ట్ చేస్తే దానికి లాభాలను వస్తాయని చెప్పి మొదటగా కొంత లాభంను బాధితుడి ఎకౌంట్లో వేసి నమ్మించారు. ఆ గ్రూపులో సైబర్ నేరగాలందరూ ఉండి ఎవరికి వారు తెలినట్టుగా ఉంటూ వాళ్లు కూడా బాధితుల వలె ఇన్వెస్ట్ చేసి లాభాలు పొందుతున్నట్టు నటిస్తూ ఫేక్ స్క్రీన్ షాట్లను బాధితుడిని నమ్మించడానికి గ్రూపులో పెట్టారు ఈ విధంగా బాధితుడి నమ్మకాన్ని సంపాదించారు. దానికి కొనసాగింపు గా అధిక మొత్తంలో ఇన్వెస్ట్ చేస్తే అధిక లాభాలు వస్తాయి అని చెప్పేసి బాధితుడి నమ్మించి బాధితుడు చేత లక్షల రూపాయలలో ఇన్వెస్ట్ చేయించారు. లాభాలు ఒక ఫేక్ వెబ్సైట్ ద్వారా చూపించారు. అవి బాధితులు విత్ డ్రా చేసుకోవడానికి ప్రయత్నించగా అవి కాలేదు, మీరు ఇంకా కొంత అమౌంట్ జమ చేస్తే అన్నీ కలిపి మీకు చివరికి వస్తాయని నమ్మించి బాధితుడి చేత సుమారు 12,00,000 వరకు మోసం చేశారు.చివరకు మోసాన్ని గమనించిన బాధితుడు 1930 కి కాల్ చేసి ఫిర్యాదు చేశాడు. ఇదే తరహా టాస్క్ బేసిడ్ ఫ్రాడ్ లో మహబూబాబాద్ జిల్లాలోని మరో వ్యక్తి సుమారు 32 లక్షల రూపాయలను పోగొట్టుకున్నాడు. ఈ విధంగా సైబర్ నేరుగాలు వివిధ రకాలుగా ఎత్తుగడలు వేసి బాధితులను మోసం చేసి అధిక మొత్తంలో డబ్బులను దోచుకుంటున్నారు. దీనిపై ప్రజలందరూ అప్రతముగా అవగాహనతో ఉండవలసిన అవసరం ఎంతైనా ఉంది ఒకవేళ ఏమైనా సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి కాల్ చేయడం ద్వారా లేదా www.cybercrime.gov.in వెబ్సైట్ ద్వారా ఎంత తొందరగా ఫిర్యాదు చేస్తే అంతగా డబ్బులను కాపాడుకునే అవకాశం కలదు అని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రామ్నాథ్ కెకన్, ఐపీఎస్ ప్రజలకు సూచించారు

# గూడూరులో జాతీయ రహదారిపై రైతుల ధర్నా

**-వరి ధాన్యాన్ని ప్రభుత్వం వెంటనే కొనుగోలు చేయాలని రైతుల డిమాండ్**

**-తడిసిన ధాన్యాన్ని మరియు తాలు ఇతర కారణాలతో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి తరుగులు లేకుండా చూడాలి: రైతులు**





యాదాద్రి భువనగిరి జిల్లా మే.15,భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి:జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండలం గూడూరు గ్రామంలో హైదరాబాద్ వరంగల్ జాతీయ రహదారిపై రైతులు పండించిన ధాన్యాన్ని తగలబెట్టి నిరసన తెలియజేస్తూ దాదాపు గంటపాటు జాతీయ రహదారిపై రైతులు ధర్నా చేయడం జరిగింది.గత పది రోజులుగా ధాన్యం కొనుగోలు చేయకుండా ప్రభుత్వం రైతుల పట్ల అవలంబిస్తున్న మొండి వైఖరికి నిరసనగా రైతులు ధర్నా చేయడం జరిగింది.ఈ సందర్భంగా పోలీసులకు మరియు రైతులకు వాగ్వాదం జరిగింది కలెక్టర్ వచ్చి ధాన్యం కొనుగోలు పై స్పష్టమైన హామీ ఇచ్చేవరకు తమ నిరసన ఆపేది లేదని రైతులు తెలిపారు.ధాన్యం కొలుగోలు పైన స్పష్టమైన హామీ ప్రభుత్వం నుండి రావాలని లేనిచో ధర్నా ఆపమని పోలీసులతో రైతులు వాగ్వాదం చేయగా స్థానిక ఎమ్మార్వో ని అక్కడికి పిలిపించడం జరిగింది.ఈ సందర్భంగా ఎమ్మార్వో ని తడిసిన ధాన్యాన్ని సైతం కొనుగోలు చేయాలని తాలు ఇతర కారణాలతో రైతుల ధాన్యం కొనుగోలు విషయంలో ఎలాంటి కటింగ్స్ లేకుండా రైతులకు నష్టం జరగకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇస్తేనే ధర్నా విరమింప చేస్తామని డిమాండ్ చేయగా సానుకూలంగా స్పందించిన ఎమ్మార్వో రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా రేపటి గురువారం నుండే ధాన్యం కొనుగోలు చేస్తామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి రాష్ట్ర నాయకులు భాషబోయిన బాల ప్రసాద్,రైతులు చిన్న యాదిరెడ్డి,గూడూరు మాధవరెడ్డి,బింగి సాయిలు,గడ్డం విజయ తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో దొంగల హల్ చల్

## పలు ఇండ్లలో చొరబడ్డ దొంగలు

జనసముద్రం న్యూస్, హుస్నాబాద్ 15:హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలోని పలు ఇళ్లల్లో చొరబడ్డ దొంగలుబుధవారం తెల్లవారుజామున 3 నుండి 4 గంటల సమయంలో నలుగురు దొంగలు ఇళ్లలో చొరబడ్డారు స్థానికులు మేలుకొనడంతో దొంగలు దొంగలు అరవడంతో చుట్టుపక్కల వారు అందరూ లేవడంతో పరారైన దొంగలను స్థానికులు హనుమాన్ మాలదరణ భక్తులు చాకచక్యంతో పరిగెడుతున్న ఒక దొంగను పట్టుకోవడం జరిగింది స్థానిక పోలీస్ స్టేషన్ సమాచారం ఇవ్వడంతో పోలీసులు వచ్చి దొంగను స్టేషన్ తీసుకువెళ్లారుఇంతకు మునుపు కూడా దొంగలు పడుతున్నారని స్థానికులు తెలియజేస్తున్నారు పోలీసులు పెట్రోలింగ్ చేసి దొంగలను పట్టుకునే విధంగా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుచున్నారు



# ఘనంగా కుందూరు వీరకోటిరెడ్డి జన్మదిన వేడుకలు

దామరచర్ల మండలం.మే 15.(జనసముద్రం న్యూస్):బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మరియు మిర్యాలగూడ వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కుందూరు వీరకోటిరెడ్డి వారి జన్మదిన వేడుకలు దామరచర్ల మండల కేంద్రంలోని వారి నివాసంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు మరియు వీరకోటిరెడ్డి అభిమానులు ఘనంగా నిర్వహించారు,అనంతరం పలువురు నాయకులు శాలువాలతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఇట్టి కార్యక్రమంలో ఎంపీటీసీ సోము సైదిరెడ్డి,ఎంపిటిసి బాల సత్యనారాయణ,మండల కో ఆప్షన్ ఎస్కే నాగుల్ మీరా,మాజీ సర్పంచ్ గుగులోతు వీరబాబు,మాజీ ఉపసర్పంచ్ గణపురం కిష్టయ్య,మరియు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు,యువ నాయకులు,యూత్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# కుటుంబమే మొదటి విద్యాలయం

## -సైకాలజిస్ట్ డాక్టర్ పరికిపండ్ల అశోక్



మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జనసముద్రం న్యూస్ మే 15 భారతదేశ వసుదైక కుటుంబం ప్రపంచానికి ఆదర్శం.మానవ సంబంధాల మధ్య అగాధాలను పూడ్చేదే కుటుంబం మన బలగమే మన బలం నేడు అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవం మానవ సంబంధాల మధ్య అగాధాలు, పెరిగి మేషనరీ, మనీ సంబంధాలు పెరుగుతున్న ఈ సందర్భంలో భారత దేశంలోని కుటుంబ సంబంధాలు మాత్రమే వేల జీవితాలను కాపాడుతున్నాయని, కుటుంబంలోని అమ్మమ్మలు, నానమ్మలు, తాతయ్యలు ఎన్నో జీవితాలు నిలబెడుతున్నారని ప్రముఖ సైకాలజిస్ట్ సైకా లజిస్ట్ల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ పరికిపండ్ల అశోక్ ఒక ప్రకటనలో తెలిపారు. అంతర్జాతీయ కుటుంబాల దినోత్సవాన్ని పురస్కరించుకొని డాక్టర్ అశోక్ మాట్లాడుతూ భార్యాభర్తలు ఇద్దరూ ఉద్యోగస్తులైన కుటుంబాల్లోనీ పిల్లలు, అన్ని ఉండి ఒంటరి వాళ్ల వలె బతుకుతూ, మానసిక సమస్యలతో బాధపడుతూ చిన్నచిన్న సమస్యలకే ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వెలుబుచ్చారు. చంద్ర మండలానికి ఇతర గ్రహాల మీదికి టూరిస్ట్లా వెళ్తున్నాం అన్న మనిషి పక్క వాడి మనసును చేరుకోలేక సతమ తమవుతున్నాడని, భారతదేశంలోని ప్రతి వ్యక్తి మన మూలాల్లోకి వెళ్లాల్సిన అవసరం ఆసన్నమైందని, మన కుటుంబ వ్యవస్థ ఎంతో విలువైనదని అమ్మమ్మ తాతయ్యలు నానమ్మలతో పిల్లలు ఎంతో చనువుగా ఉంటూ వాళ్ళ మానసిక ఒత్తిడిని డిశ్చార్జ్ చేసుకుంటారని, ఈ విషయాలను బాగా చదువుకున్నామన్న తల్లిదండ్రులు గమనించాలని, ఏ కుటుంబంలోనైతే అమ్మమ్మ నానమ్మలు ఉంటారో ఆ కుటుంబం ఎంతో సమన్వయంతో అభివృద్ధి చెందుతుందని, సామాజిక, ఆర్థిక, మానసిక సమస్యలకు పరిష్కారాలు వెతకడం కుటుంబ సంబంధాలతోనే సులువని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు. ఇటీవల భారత దేశంలో కూడా విడాకుల సంఖ్య పెరగడానికి కుటుంబ సంబంధాల లేమినే కారణమని, మనం ఎంత అభివృద్ధి చెందుతున్న కుటుంబ బంధాలు ఆత్మీయత ఒకరినొకరు కష్టసుఖాలు అవకాశం కుటుంబ వ్యవస్థ ద్వారానే ఉంటుందని ప్రతి ఒక్కరు గుర్తించాలని తెలిపారు.



# ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య తండ్రి దిశ కర్మలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళి నాయక్ డిసీసీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి

మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి జన సముద్రం న్యూస్ మే 15 టేకులపల్లి మండలం కోయగూడెం లో ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య తండ్రి దశదిన కర్మలకు హాజరైన తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి వర్యులు గౌరవ శ్రీ తుమ్మల నాగేశ్వరరావు మహబూబాబాద్ శాసన సభ్యులు డాక్టర్ భూక్య మురళి నాయక్ మహబూబాబాద్ జిల్లా డీసీసీ అధ్యక్షులు జేన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి ఈ కార్యక్రమంలో,వైరా ఎమ్మెల్యే మాలోత్ రామదాసు నాయక్ ,జిల్లా అధ్యక్షులు పువ్వాల్ల దుర్గ ప్రసాద్ .కనగాల పేరయ్య ,మూల మధుకర్ రెడ్డి తదితర ముఖ్య నాయకులు పాల్గొన్నారు...



# పాపన్నపేట మండల కేంద్రంలో బీహార్ కూలీలు

జనసముద్రంన్యూస్, మే 15 (పాపన్నపేట ) పాపన్నపేట మండల పరిధిలోని పలు గ్రామాల్లో ఐకెపి సెంట్రల్ వద్ద బీహార్ కు చెందిన కూలీలు వరి ధాన్యాన్ని రవాణా చేస్తున్నారు బీహార్ కు సంబంధించిన కూలీలతో తెలంగాణ రైతులు పోటీ పడలేకపోతున్నారు బీహార్ కు సంబంధించిన మాట్లాడగా రోజువారి కూలీ రూ,, ఒక్కొక్కరికి1000 రూపాయలు పడుతుందని బీహార్ కూలీలు నితేష్, సుధీర్, నిరంజన్ తెలిపారు



# అనారోగ్యంతో బాధపడుతున్న మిత్రుడికి ఆర్థిక సాయం

జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం పట్టణనికి చెందిన 1989 –90 పదవ తరగతి విద్యనభ్యించిన మిత్రులు తోటి మిత్రుడు చెర్ల పల్లి గ్రామానికి చెందిన శాఖాపురం రవీందర్ అనారోగ్యంతో బాధపడుతున్నాడని తెలిసి తల కొన్ని పోగుచేసి 18 వేల రూపాయలను ఆర్థిక సహాయంగా అందజేశారు ఈ కార్యక్రమంలో మిత్రులు నాగభూషణం, రమేష్, జలపతి, రఘు, సుగేందర్, గంగయ్య ,పాల్గొన్నారు.

# నవభూమి విలేకర్ థామస్ కు బహిరంగ క్షమాపణ చెప్పాలి

**జగ్గన్నను మావోయిస్టుగా దుష్ప్రచారం చేస్తున్న నాయని శ్రీనివాసరెడ్డి పై చర్యలు తీసుకోవాలి**

**పత్రిక స్వేచ్ఛను హరించడం తగదు**

**అఖిలపక్షం,కులసం ఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ జ్యోతిరావు పూలే విగ్రహాలకు మెమోరాండం అందజేత**







మహబూబాద్ జిల్లా బయ్యారం మండలం ప్రతినిధి ఉపేందర్ జనసముద్రం న్యూస్ మే 15 మహబూబాద్ జిల్లా, బయ్యారం మండల కేంద్రంలో స్థానిక అంబేద్కర్ సెంటర్లో బయ్యారం నవభూమి విలేకరి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన శ్రీనివాస్ రెడ్డిని పార్టీ నుండి సస్పెండ్ చేసి పదవి నుండి తొలగించాలని అఖిలపక్షం కుల సంఘాల ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేశారు... గత రెండు రోజుల నుండి సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం అవుతున్న సంఘటనను గురించి పలు రాజకీయ కుల,సంఘాల నాయకులు మాట్లాడుతూ,ఒక విలేకరిపై రాజకీయ పార్టీ నాయకులు ఇలాంటి పదజాల వాడడం సమంజసం కాదని వారు అన్నారు. సిపిఐ (ఎంఎల్) ప్రజాపందా డివిజన్ కార్యదర్శి బిళ్ళకంటి సూర్యం మాట్లాడుతూ,పత్రికా స్వేచ్ఛ అనేది భారత దేశంలో చాలా ప్రభావితంగా ఉంది. సమాజంలో మంచినీ గురించి మొత్తం రాసేది ఒక విలేకరని భారత దేశంలో పత్రికకు ఓ మంచి గుర్తింపు ఉందని కానీ అలాంటి పత్రిక స్వేచ్ఛకు భంగం కలిగించే విధంగా కొంతమంది వ్యక్తులు నిజ నిజాలు తెలుసుకోకుండా అనుచిత వ్యాఖ్యలు చేయడం బాధాకరం అన్నారు.అదేవిధంగా 18 పార్లమెంటు ఎన్నికలు జరుగుతుండగా ఒకరిద్దరి మధ్య గొడవను వక్రీకరించి వివిధ సామాజిక మాధ్యమాల్లో ప్రచురించారు. అలా ప్రచురించిన వార్తను చూసిన నవ భూమి రిపోర్టర్ శెట్టి థామస్ అక్కడ ఏం జరిగిందో పూర్తి విషయాన్ని తెలుసుకొని ప్రజలకు నిజ నిజాలు తెలియజేసే ప్రయత్నం చేశాడు.ఇలా చేయడం ద్వారా తమపై ఆరోపణలు వస్తాయేమో అని ఆయన శ్రీనివాస్ రెడ్డి ఇలాంటి వార్తలు ఎందుకు రాశావని దుర్భాషలాడుతూ సామాజిక మాధ్యమాల్లో అసభ్య పదజాలంతో సందేశాలు పంపుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని సిపిఐ ఎంఎల్ ప్రజాపంథ తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు..శ్రీనివాస్ రెడ్డి అనిచిత వ్యాఖ్యలపై బిజెపి మండల అధ్యక్షుడు రసాల నరేష్ యాదవ్ మాట్లాడుతూ, సమాజంలో విలేకరి పాత్ర అత్యంత కఠినమైన పాత్ర అంత కఠినమైన పాత్రను నిర్వహిస్తూ సమాజం జరిగే అవినీతి అక్రమాలను వెలికి తీసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్య అనుసంధానంగా చేస్తున్న విలేకరిపై అనుచిత వ్యాఖ్యలు చేయడం అనేది సరైన పద్ధతి కాదని ఒకవేళ విలేకరి ఏదైనా పొరపాటు చేసి ఉంటే న్యాయపరంగా చట్ట పరిధిలో తగు చర్యలు చేపట్టాలి గాని ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేయడం ముమ్మాటికీ తప్పే అని వారన్నారు.ప్రజాపందా నాయకులు ఉమ్మగాని సత్యం మాట్లాడుతూ. ఈ దేశంలో పత్రిక ఉన్నంత స్వేచ్ఛ మరి ఏ రాజకీయ పార్టీలకు లేదని ఎందుకంటే ఎక్కడైతే అన్యాయం జరుగుతుందో ఎక్కడైతే ఆపద ఉంటుందో ఎక్కడైతే మహిళల మీద కాలు జరుగుతాయో అక్కడ వాలి ఆ వాస్తవాలను తెలుసుకొని ప్రభుత్వానికి ప్రజలకు అనుసందంగా ఉండే విలేఖలపైనే దాడులు చేయడం ముమ్మాటికి సిగ్గుచేటని వారన్నారు. నిన్న కాకా మొన్న జరిగిన పార్లమెంట్ ఎన్నికల్లో గ్రామపంచాయతీ ఆఫీస్ ముందు ఓ ఇద్దరి వ్యక్తుల మధ్య జరిగిన గొడవను ఆసరాగా తీసుకొని దాన్ని రాజకీయంగా పూసినటువంటి వ్యక్తి దిశ విలేకరి నాయని ఇంద్రారెడ్డి ఆయనకు ఇష్టం వచ్చిన పద్ధతులలో ఆ రైతుపై మావోయిస్టు అని ముద్ర వేసి ఇసుక మాఫియా అని లేనిపోని అబండాలు వేసి పలు వార్త కథనాల్లో సామాజిక మాధ్యమాల్లో ప్రచురించాడు. కామ్రేడ్ జగ్గన్న తన కుటుంబాన్ని మొత్తం వదిలేసి 21 సంవత్సరాల పాటు అజ్ఞాతం ప్రజలలో ఏ ఒక్కరిని ఇబ్బంది పెట్టకుండా ఏ ఒక్కరి దగ్గర తప్పుగా ప్రవర్తించిన సందర్భాలు లేనే లేవని కామ్రేడ్ జగ్గన్న గురించి ప్రజలకు ఇంచు ఇంచు తెలుసని వారన్నారు. ఇలాంటి దుష్ప్రచారాలు చేస్తే ఎవరు నమ్మరని వాళ్ళ తమ్ముడు కాంగ్రెస్ పార్టీ నాయకుడు శ్రీనివాస్ రెడ్డితో సామాజిక మాధ్యమాల్లో తప్పుడు సమాచార సందేశాలను గ్రూపులో పెట్టి రాక్షసానందం పొందడం అనేది ప్రజాపందా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని వారన్నారు. అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా తెలంగాణ బీసీ యువజన సంగం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కొత్త వినయ్ బాబు మాట్లాడుతూ, నవభూమి రిపోర్టర్ శెట్టి థామస్ ప్రచురించిన వార్త కథనాలను ఓర్చుకోలేక అతనిపై దాడి చేసే విధానాన్ని బిసి యువజన సంఘం తీవ్రంగా ఖండిస్తుందని తెలియజేశారు. బయ్యారం కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడుగా ఉన్న శ్రీనివాస్ రెడ్డి బీసీ బిడ్డలపై బహుజనులపై నిత్యం విషయం చిమ్ముతూ తానే ఒక హీరోలాగా అతనికి అతనే ముఖ్యమంత్రి లాగా ఒక నియంతలాగా ఫీల్ అయిపోయి సామాజిక మధ్యమలో ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం బయ్యారం మండల ప్రజలు గమనిస్తూనే ఉన్నారని గతంలో కూడా బంజారా బిడ్డ భూక్య ప్రవీణ్ నాయక్ ను పార్టీ నుంచి సస్పెండ్ చేసేదాకా వివిధ కుట్రలు పన్ని అమాయక గిరిజన బిడ్డను సస్పెండ్ చేయించాడని, ఇలా చెప్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి సామాజిక మాధ్యమాల్లో ఎవరైనా ఒక పోస్ట్ పెడితే వారికి ఇతనికి సంబంధం లేని విషయంలో కలుగజేసుకొని వెంటనే కౌంటర్గా మరో మెసేజ్ పెడతాడని, బీసీ సంఘం తరఫున మహబూబాబాద్ జిల్లా అధ్యక్షులు భరత్ చంద్ర రెడ్డిని ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే కోరం కనకయ్యని బయ్యారం మండల అధ్యక్షుడు కంబాల ముసలయ్యని సూటిగా అడుగుతున్న ఇలాంటి కుయుక్తులు పాల్పడే వ్యక్తిపై ఇంతవరకు ఎలాంటి చర్యలు తెచ్చుకుంటున్నారని అడుగుతున్నా, మా నవభూమి రిపోర్టర్ వివిధ సేవా కార్యక్రమంలో పాల్గొని సమాజంలో జరిగే మంచి చెడుల మీద ఒక అవగాహన కలిగిన వ్యక్తిపై ఎక్కడ అవినీతికి పాల్పడకుండా నీతి నిజాయితీగా బతుకున్న అతనిపై అసభ్య పదజాలంతో బూతులు తిట్టడం ఏంటిని ..? సోషల్ మీడియాలో అసభ్య పదజాలంతో సందేశాలు పెట్టడం ఏంటిని..?నువ్వు రెడ్డి కులం అనే అహంకారమా కులంకారంతో ఒక బహుజన బిడ్డను ఇలా టార్గెట్ చేసి తిడితే మేము ఊరుకోము. మా ఓట్లతో సీట్ల మీద కూర్చున్న మీరు మా మీద పెత్తనం చేయాలని చూస్తే ఊరుకునేది లేదు మండల అధ్యక్షుడు జిల్లా అధ్యక్షుడు ఈ విషయంపై సమీక్ష జరిపి అతన్ని పదవి నుండి పార్టీ నుండి సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.. ఇలాగే భవిష్యత్తులో ఇలాంటి పిచ్చి పిచ్చి వేషాలు వేసి బహుజన బిడ్డను కించపరిచే విధంగా మాట్లాడితే, కచ్చితంగా రాబోయే రోజుల్లో మీ గుడ్డలు ఊడదీసి నడి బజార్లో నిలబెడతామని తీవ్రంగా హెచ్చరించారు.. ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు బిక్షపతి కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడుతూ, పత్రిక విలేకరుల స్వేచ్ఛని హరించడం అనేది పార్టీలకు కానీ ప్రభుత్వాలకు కానీ సాధ్యపడదు. ఒక్క సిర చుక్క లక్ష మెదళ్లకు కదలిక శీర్షిక విలేకరులకు మాత్రమే వర్తిస్తుంది. సమాజంలో అంటరానితనాన్ని వెలిలోకి తీసుకువచ్చి ప్రత్యేక కథనాలు రాసి ప్రజలకు ప్రభుత్వానికి వారదలుగా ఉండే జర్నలిస్టు సోదరులపై అధికార మదంతో అన్నదమ్ముల అండలతో ఇలాంటి అనుచిత వ్యాఖ్యలు చేసిన వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారూ భారత రాజ్యాంగానికి, జర్నలిజం అనేది ఒక మూల స్తంభాలాంటిది. జర్నలిస్టు యొక్క లక్షణం ఏమిటంటే,ఒక ప్రజల సమస్యలే తమ సమస్యలుగా ముందు వెనక చూడకుండా వల్లి న్యూస్ కవర్ చేస్తాడు. ఈ సమాజంలో విలేకర్ అనే పదానికి గౌరవం లేకుండా పోయింది ఎందుకు..? గౌరవం లేకుండా పోయిందంటే ఉదాహరణకు నిన్న జరిగిన సంఘటన మండలంలో సామాజిక మాధ్యమాలలో ఒక వార్త ఇరువూరు మధ్య గొడవను ఒక విలేకరి వార్త రాసి సామాజిక మాధ్యమాల్లో పెడితే దాన్ని జీర్ణించుకోలేని తన సహోదరుడు ఉన్మాదంతో వ్యక్తులను కించపరిచే విధంగా మాట్లాడడం ద్వారా భవిష్యత్తులో మరో విలేకరి ఇలాంటి వార్తలు రాయడానికి భయపడే విధంగా భయభ్రాంతులకు గురిచేసి పరిస్థితి బయ్యారం మండల కేంద్రంలో ఏర్పడింది. అగ్రకుల అహంకారంతో మేము ఏదైనా చేస్తాం ఎంతవరకైనా తెగిస్తావుంటే కోరుకునేది లేదు. రోజులు మారిపోయాయి గత పాలకులు వేరు ఇప్పుడున్న పరిస్థితులు వేరు కాబట్టి అన్ని తెలుసుకొని మసులుకుంటే అందరికీ మంచిదని లేకపోతే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.. ఈ నిరసన కార్యక్రమం సభ ముగింపును ఉద్దేశించి ప్రజాప్రస్ క్లబ్ అధ్యక్షుడు తుడుం రాజేష్ మాట్లాడుతూ, ఈ దేశంలో పత్రిక స్వేచ్ఛ రోజుకి రాజకీయనాయక చేతుల్లో కీలుబొమ్మలాగా తయారవుతుంది. రాబోయే రోజుల్లో ఇలాగే ఉంటే పత్రికా స్వేచ్ఛకే తీవ్ర నష్టం వాటిల్లే అవకాశం ఉందని ఇప్పటికైనా జర్నలిస్ట్ సోదరులందరూ ఎక్కడ ఎవరి మీద దాడి జరిగినా ఐక్యంగా ఉండి మన హక్కుల కోసం పోరాటం చేసి సమాజంలో జరుగుతున్న మంచి చెడులపై ప్రభుత్వానికి ప్రజలకు వారదులుగా నిలబడి ప్రజల పక్షాన కొట్లాడాల్సిన బాధ్యత ఉందని ఇలాంటి ఒకటి రెండు అధికారం మదంతో కొంతమంది చేసే అరాచక పనులను నిలుదిస్తూ మనం ముందుకు పోవాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో అఖిలపక్ష నాయకులు, కుల సంఘ నాయకులు మీడియా మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

# రోటిగూడ సామాజిక సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం



జన్నారం జన సముద్రం న్యూస్:మంచిర్యాల జిల్లా జన్నారం మండలం రోటిగూడ గ్రామంలో రోటీగూడ గ్రామ సామాజిక సంక్షేమ కమిటీ ఆధ్వర్యంలో గత మూడు రోజుల క్రితం గోనే రామాక్క కుమారుడు గోనె నరసయ్య అనారోగ్యంతో చనిపోయారు గోనె రామక్కది చాలా నిరుపేద కుటుంబం కావడంతో తినడానికి తిండి లేక సతమతమవుతున్న తరుణంలో విషయం తెలుసుకున్న రోటిగుడ సామాజిక సంక్షేమ కమిటీ గోనె రామక్క కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సహాయం అందజేశారు ఈ సందర్భంగా గ్రూప్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్ గారు మాట్లాడుతూ గత సంవత్సరం మహాశివరాత్రి రోజున ఏర్పాటు చేసుకున్న సామాజిక సంక్షేమ కమిటీ దాతల విరాళాలతో నిరుపేదలను ఆదుకుంటుందన్నారు ఈ యొక్క కమిటీకి విరాళాలలా సేకరణ పుట్టినరోజులు, పెళ్లి రోజులు, శుభకార్యాలు, పండగలకు, విరాళాలలు సేకరించి సేకరించిన విరాళాలతో అర్హులైన నిరుపేదలను గుర్తించి సహాయం చేయడం జరుగుతుందని అన్నారు విరాళాలు అందించిన దాతలకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో గ్రూప్ అడ్మిన్ పాలాజీ శ్రీనివాస్, గాజుల సత్తయ్య, ఉప్పు శ్రీనివాస్, గోనె గట్టయ్య, శివనూరి శ్రీనివాస్, పాదం రాజిరెడ్డి, ఉప్పు నర్సింగ్, పులిశెట్టి లవన్ కుమార్, నీరటి మల్లేష్, గోనె గోపాల్, ములంగిరి చంద్రయ్య, గోనె రమేష్ గ్రామ సామాజిక కార్యకర్తలు విరాళాలు దాతలు పాల్గొన్నారు.

## సమాజ సేవలో యశోద ఫౌండేషన్ ఎల్లప్పుడూ అండగా ఉంటుందిలి



జనసముద్రం న్యూస్// మునగాల //మే 15మునగాల : సమాజ సేవలో యశోద ఫౌండేషన్ ప్రజలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు నరాల రుక్క రావు అన్నారు. బుధవారం మండల పరిధిలోని బారకత్ గూడెం గ్రామానికి చెందిన నూకమల అక్కమ్మ రాములు కుటుంబానికి నిత్యవసర సరుకులతో పాటు డబ్బులను అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నూకమల్ల రాములు అక్కమ్మ కుటుంబం ఎంతో దినస్థితిలో ఉండడంతో వారి జీవించడానికి డబ్బులు లేక ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న మేము నిత్యవసర సరుకులు అందజేశామని, పోలిశెట్టి నవీన్ కుమార్ బియ్యం, డబ్బులను చల్ల గురవయ్య లు అందజేశారు. పలువురి దాతలతో మాట్లాడి కొంతమేర సహాయం చేసేందుకు యశోద ఫౌండేషన్ ముందు ఉంటుందని వారు అన్నారు. ఈ కార్యక్రమంలో యశోద ఫౌండర్ సభ్యులు ఓరుగంటి రవి, చల్ల గురవయ్య, ఆర్ఎంపి గోలి పూర్ణ శంకర్, కుమ్మరి వెంకన్న, బాల బోయిన ఉపేందర్, బోనాల శ్రీనివాస్ పాల్గొన్నారు.



## ఉరి వేసుకొని యువకుడు ఆత్మహత్య

యాదాద్రి భువనగిరి జిల్లా మే.15, భువనగిరి నియోజకవర్గ ప్రతినిధి: జనసముద్రం న్యూస్ బీబీనగర్ మండల కేంద్రంలో చెట్టుకు ఉరివేసుకుని ఓ యువకుడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు.పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం ఎంఎస్ఎన్ కంపెనీ వెనక ఉన్న వెంచర్ లో యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు.మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం భువనగిరి ఏరియా ఆసుపత్రికి తరలించారు.ఈ మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## మాజీ ఎమ్మెల్యే రవీంద్ర కుమార్ ను పరామర్శించిన గుత్తా సుఖేందర్ రెడ్డి

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:15నల్లగొండ జిల్లా బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ తండ్రి కనిలాల్ నాయక్ శివైక్యం పొందటం కారణంగా విషాదంలో ఉన్న వారి కుటుంబాన్ని ఈరోజు తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులతో కలిసి పరామర్శించి కనిలాల్ గారి చిత్ర పటానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంలో ఆయనతో పాటు మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ, మాజీ మున్సిపల్ చైర్మన్ వడ్త్య దేవేందర్ నాయక్, మాజీ వైస్ యంపీపి సుభాష్ గౌడ్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ శిరందాసు లక్ష్మమ్మ, కృష్ణయ్య, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు యూనుస్, టీవీఎన్ రెడ్డి, రాజవర్ధన్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్సీ అభ్యర్థి తీన్మార్ మల్లన్న ను గెలిపించాలి

**ప్రతి ఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు సైనికులా పనిచేసి మొదటి ప్రాదాన్యత ఓటు వేసి గెలుపుకు సహకరించలి**

**దుమ్మగూడెం మండలకాంగ్రెస్ అధ్యక్షులులంక శ్రీనివాసరావు (అబ్బులు )పిలుపునిచ్చారు.**



భద్రాద్రి కొత్తగూడెం జిల్లా దుమ్ముగూడెం మే 15 (జనసముద్రం న్యూస్ )ప్రశ్నించేగొంతుక నిత్యం ప్రజల సమస్యలపై పోరాడే వ్యక్తి గత ప్రభుత్వం లో జరిగిన అరాచకలను ఎప్పటికపుడు ప్రజల ముందు ఉంచి నిజమైన జర్నలిస్టుగా ప్రజలకు వివరించిన తీన్మార్ మల్లన్న ను కాంగ్రెస్ పార్టీ గుర్తించి ఖమ్మం నల్గొండ వరంగల్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ అభ్యర్థిగా నియమించడం చాలా సంతోషకారమైన విషయం అని దీనిలో భాగంగానే ఈనెల 27న జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో భద్రాచలం నియోజకవర్గవ్యాప్తంగా ప్రతి గ్రామం లో ఉన్న పట్టభద్రులను గుర్తించి ప్రతిఒక్క కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పనిచేసి తిన్మార్ మల్లన్నకు మొదటి ప్రాదాన్యా ఓటు వేసే విధంగా సహకారం అందిచలని కాంగ్రెస్ పార్టీ నాయకులకు కార్యకర్తలకు దుమ్మగూడెం మండలఅధ్యక్షులు లంక అబ్బులు పిలుపునిచ్చారు.

## వికారాబాద్ జిల్లా పరిగి నియోజకవర్గం మక్త వెంకటాపూర్ గ్రామానికి చెందిన



జనసముద్రం న్యూస్ మే 15న హ్యూమన్ రైట్స్ పబ్లిక్ ప్రొటెక్షన్ సర్వీస్ వికారాబాద్ జిల్లా ఎగ్జిక్యూటివ్ సభ్యునిగా విస్లావత్ రమేష్ నాయక్,నా పోరాటం గుర్తించి వికారాబాద్ జిల్లా అధ్యక్షుడు వెంకట్ రెడ్డి,ఎన్నుకోవడం జరిగింది వికారాబాద్ జిల్లాలో ఎక్కడ అన్యాయం జరిగినా నా పోరాటం ఆగదు.





## 'టెట్" అభ్యర్థులకు టిశాట్ క్లాసులు ప్రారంభం.

జనసముద్రం జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 15 మే తెలంగాణ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (టి.ఎస్.పి.ఎస్.సి) ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "టెట్" (టీచర్స్ ఎలిజిబిలిటీ టెస్ట్) కు హాజరయ్యే అభ్యర్థులకు పరీక్ష రాసే విధానంలో మెలకువలు, సలహాలు, సూచనలు అందించడానికి టిశాట్ ప్రత్యేకంగా లైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు సీఈవో బోధన పల్లి వేణుగోపాల్ రెడ్డి ఒక ప్రకటన విడుదల చేశారు.బుధవారం నుంచి నాలుగు రోజులపాటు ఐదు సబ్జెక్టులపై లైవ్ కార్యక్రమాలను ఏర్పాటు చేసినట్టు తెలిపారు.టీశాట్ నిపుణ ఛానల్ లో ఉదయం 11 గంటల నుండి 12 గంటల వరకు ప్రత్యక్ష ప్రసారం చేయనున్నట్లు ఆయన వెల్లడించారు.15 వ తేదీన సైకాలజీ, 16 వ తేదీన టీచింగ్ మెథడ్స్, 17వ తేదీన తెలుగు, 18వ తేదీన ఫిజికల్ సైన్స్, మ్యాథ్స్ సబ్జెక్టులపై ప్రసారం చేస్తామన్నారు.ఇవే కార్యక్రమాలు మరుసటి రోజు సాయంత్రం ఐదు నుంచి ఆరు గంటల వరకు తిరిగి ప్రసారం అవుతాయన్నారు.ఇప్పటికే టెట్ అభ్యర్థుల కోసం సుమారు 200 ఎపిసోడ్స్ టిశాట్ డొమైన్ లో అందుబాటులో ఉన్నాయన్నారు.ఈనెల 20వ తేదీ నుండి "టెట్" పరీక్షలు ప్రారంభం అవుతున్న విషయం విధితమే. "టెట్" పరీక్షకు హాజరయ్యే నిరుద్యోగ బి.ఎడ్, డి.ఎడ్ అభ్యర్థులతో పాటు ఇన్ సర్వీస్ టీచర్లు కూడా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# జగ్గన్న పై తప్పుడు ప్రచారం చేస్తున్న దిశా రిపోర్టర్ ఇంద్రారెడ్డి

## కామ్రేడ్ జగ్గన్న మాజీ మావోయిస్టు కాదు

## ఇసుక మాఫియా కాదు







జన సముద్రం న్యూస్ మే 15 మహబూబాబాద్ జిల్లా గార్ల బయ్యారం మండలం ప్రతినిధి ఉపేందర్ జనసముద్రం. 18వ పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ఒక దిశా పత్రికా ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్తకు జగ్గన్నకు మధ్య తగువు జరిగింది. కానీ వాస్తవ విషయాలు తెలుసుకోకుండా కొంతమంది విలేకర మిత్రులు దానిని మసిపూసి మారేడు కాయ చేసే విధంగా ఇష్టానుసారంగా రాతలు రాస్తున్నారు కొన్ని పత్రికల్లో మాజీ మావోయిస్టు జగ్గన్న దాడి ఇసుక మాఫియా జగ్గన అంటూ కథనాలు రాశారు వాస్తవానికి కామ్రేడ్ జగ్గన్న సిపిఐఎంఎల్ ప్రజా పంద పార్టీలో క్రియాశీలకముగా 21 సంవత్సరాలు అజ్ఞాత జీవితం గడిపాడు. పీడిత తాడిత పేద ప్రజల కోసం అలుపెరగని ఉద్యమాలు నిర్వహించి గిరిజనుల హక్కుల కోసం పోరాట నిర్వహించి వారి జీవన కోసం వేలాది ఎకరాల పోడు భూములు నరికించిన ఘనత కామ్రేడ్ జగ్గన్న కు ఉంది అన్నారు నిజాన్ని నిర్భయంగా చెప్పే నైజం ముక్కుసూటి తనం జగన్న నైజం అన్నారు. దోపిడీకి అణిచివేతకు వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించిన కామ్రేడ్ జగ్గనను మావోయిస్టు ఇసుక మాఫి అనడాన్ని సిపిఎంఎల్ ప్రజాపంద బయ్యారం మండల కమిటీ తీవ్రంగా ఖండిస్తుంది అసలు ఏం జరిగింది బయ్యారం గాంధీ సెంటర్లో సిపిఎంఎల్ ప్రజాపంద నూతన కార్యాలయాన్ని నిర్మించుకున్నాం ఆ కార్యాలయంలో నాపబండలు వేసుకునుటకు బరంతు కోసం ఇసుకని ఒక ట్రాక్టర్ ఓనర్ ని అడిగారు వారు అంగీకరించగా అధికారులకు మా ఆఫీస్ కి ఇసుక కావాలని చెప్పగా వారు కూడా తోలుకోమన్నారు ఆ క్రమంలోనే ఇసుకతోరుతున్న ట్రాక్టర్ ను దిశ పత్రిక ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త నాయిని ఇంద్రారెడ్డి ఆ ట్రాక్టర్ ను ఫోటో తీసి అధికారుల గ్రూపులో పెట్టగా అధికారులు ఆ ట్రాక్టర్ ని ఆపారు విషయం తెలిసిన మేము అధికారులకు ట్రాక్టర్ ఇసుక మా ఆఫీసుకు అని చెప్పగా వారు తీసుకెళ్ళమన్నారు మరల దిశా విలేకరి పెద్ద అధికారులకు ఆ ఫోటో పంపించగా మా ఆఫీస్ వద్ద పోసిన ఇసుకను ట్రాక్టర్లు ఎక్కించుకొని అధికారులు తీసుకువెళ్లారు18వ పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బయ్యారం గ్రామంలో అధికార విపక్ష పార్టీలు జోరుగా డబ్బులు పంపిణీ చేస్తున్న క్రమంలో గాంధీ సెంటర్లో దిశా విలేఖరి నాయిని ఇంద్రారెడ్డిని కామ్రేడ్ జగ్గన్న ప్రశ్నించాడు మా ఆఫీస్ వద్ద పోసిన ఇసుక నువ్వు తీసుకెళ్లావు కదా మరి ఎన్నికల్లో ఇంత డబ్బులు విచ్చలవిడిగా పంచితే దాని గురించి వ్రాసే బాధ్యత మీకు లేదా అని ప్రశ్నించాడు దానికి విలేఖరి ఇంద్రారెడ్డి నా ఇష్టం నువ్వు ఎవడ్రా నాకు చెప్పడానికి అంటూ బూతులు తిట్టగా అక్కడ గొడవ జరిగింది ఇంద్రారెడ్డి చెప్పు తీసుకొని లంజా కొడకా ఏందిరా అంటూ బూతు పురాణం మొదలయ్యగా జగ్గన దానికి సమాధానం చెప్పాడు అసలు జరిగిన కథ ఇది కానీ పత్రికలలో కొంతమంది విలేకర మిత్రులు జగ్గన్న మావోయిస్టు ఇసుక మాఫియా అంటూ రాతలు రాశారు ఇది సరైనది కాదని భావిస్తున్నాం దిశా పత్రిక ముసుగులో ఉన్న ఆర్ఎస్ఎస్ కార్యకర్త నాయన ఇంద్రారెడ్డి దేశంలో బిజెపి గెలవాలి అంటూ కూడా ప్రచారం చేస్తున్నారు విలేఖరి అనే అతను ఒక పార్టీకి అనుకూలంగా ఉండటం సరైన ఆలోచించండిఅసలు బయ్యారంలో ఏం జరుగుతుంది ఇసుక మాఫియా ఎవరు చేస్తున్నారు అక్రమవసులకు ఎవరు పాల్పడుతున్నారు అనే విషయాలు ప్రజలకు మొత్తం కూడా తెలుసు. ఇవాళ విలేకరి ముసుగులో ఉండి ఇసుక మాఫియా కొంతమంది విలేకరులు చేస్తుంది వాస్తవం కాదా ప్రజలను అధికారులను ఇటుక బట్టి ఓనర్లను డీలర్లను కొంతమంది విలేకరమిత్రులు బ్లాక్ మెయిల్ చేస్తుంది వాస్తవం కాదా అన్ని వారే చేసుకుంటూ మా నాయకుని పై ఆరోపణలు చేయడం సరైనది కాదని భావిస్తున్నాం విలేఖరి అనే అతను ప్రజల గొంతుక కావాలి నిజాలను నిర్భయంగా వ్రాసి ప్రజా సమస్యలను ప్రభుత్వానికి తెలియజేసి ప్రజలకు ప్రభుత్వానికి మధ్యలో వారధిగా ఉండేవాడే విలేకరి కానీ అసలు విషయాలను తెలుసుకోకుండా పత్రికల్లో ఇష్టానుసారంగా రాయడం సరైన భావిస్తున్నాం వాస్తవ కత విషయాలను అధ్యయనం చేసి వార్తలు రావాలని కోరుతున్నాం ఈ ప్రజపంథా మహబూబాబాద్ డివిజన్ నాయకులు కామ్రేడ్ ఉమాగాని సత్యం లిజక్కుల యాకయ్య బయ్యారం టౌన్ కమిటీ నాయకులు గుర్రం పూర్ణ భక్తుల ధనంజయ పాల్గొన్నారు అభినందనలతో బిల్లా కంటి సూర్యం సిపిఐ ఎంఎల్ ప్రజాపంథా బయ్యారం మండల కార్యదర్శి 9989 323835

## ఏలూరు నియోజకవర్గం లో పోలింగ్ రోజున జరిగిన పరస్పర దాడుల మీద స్పందించిన రెడ్డి అప్పల నాయుడు



జన సముద్రంలో న్యూస్ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15 ఏలూరులో సార్వత్రిక ఎన్నికలు జరిగీ రెండు రోజులు పూర్తయిన కూడా ఇంకా ఏలూరు నియోజకవర్గం లో పరస్పర దాడులు ఆగకపోవడంతో నియోజకవర్గ ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారని రెడ్డి అప్పల నాయుడు ఆవేదన వ్యక్తం చేశారు.. పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏలూరు నియోజకవర్గంలో ఎన్నడూ జరగని విధంగా పరస్పర దాడులతో పెట్రేగిపోయారని 13వ తేదీ ఎన్నికల రోజునే పోణంగిలో జరిగిన సంఘటన దీనికి ఉదాహరణ అన్నారు.. అంతేకాకుండా నిన్న రాత్రి కూడా కోడి కత్తులతో, సీసా పెంకులతో దాడులు చేయడం,కార్యకర్తల్ని గాయపరచుకోవడం చాలా బాధాకరమని, తక్షణమే పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని దాడులు చేసిన వారిని అరెస్టు చేయాలని రెడ్డి అప్పలనాయుడు డిమాండ్ చేశారు.. పోలీసులు తమ విధులను సక్రమంగా నిర్వర్తించి ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా చూసుకోవాలని, బాధ్యులపై తగు చర్యలను తీసుకోవాలని సూచించారు.. ఎంతో ప్రశాంతంగా ఉండే ఏలూరు నియోజకవర్గంలో ఈ విధమైన పరిణామాలు జరగడం చాలా బాధాకరమని అన్నారు.. మరో 20 రోజుల్లో నూతన ప్రభుత్వం ఏర్పాటు జరిగిన తర్వాత గెలిచిన శాసనసభ్యులు ఇటువంటి సంఘటనలు అరికట్టే విధంగా, ప్రజలకు రక్షణ కల్పించాలని నాయకులను రెడ్డి అప్పలనాయుడు కోరారు..

## ఏలూరు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో విజయవాడ చెందిన.

## రెయిన్ బ్రో చిల్డన్స్ హాస్పిటల్ వారిచే తల సేమియా అవగాహన కార్యక్రమం



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15ఏలూరు ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి ప్రాంగణంలో ఉన్న రెడ్ క్రాస్ తల సేమియా భవనంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఏలూరు జిల్లా శాఖ ఆధ్వర్యంలో రెయిన్ బో చిల్డ్రన్స్ హాస్పిటల్ విజయవాడ వారిచే తల సేమియా వ్యాధి పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా చిన్నపిల్లల వైద్యనిపుణురాలు మరియు కన్సల్టెంట్ పీడియాట్రిక్ హేమటో ఆంకాలజిస్ట్ డాక్టర్ వీణ అక్కినేని మాట్లాడుతూ దేశంలో తల సేమియా కేసులు పెరగడానికి ముఖ్య కారణం ప్రజలలో సరైన అవగాహన లేకపోవడమేనని, ఆరు నెలల నుంచి 18 సంవత్సరాల లోపు పిల్లలు రక్తహీనతతో బాధపడుతున్నట్లయితే గనుక డాక్టర్ సలహాతో తల సేమియా హిమోఫిలియా, వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవాలని అన్నారు. తల సేమియా వ్యాధి పిల్లలకు బోన్ మ్యారో ట్రాన్స్ ప్లాంటేషన్ పరిష్కారం ఉన్నప్పటికీ మ్యాచింగ్ దాత దొరకాలని, ఇది ఖర్చుతో కూడుకున్నప్పటికీ స్వచ్ఛంద సంస్థలు మరియు ప్రభుత్వం సహకారంతో చేస్తున్నామని అన్నారు. అనంతరం తల సేమియా చిన్నారులను పరీక్షించి, మందులను సూచించారు.ఈ సందర్భంగా జిల్లా రెడ్ క్రాస్ చైర్మన్ బీవీ కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రతి సంవత్సరం సుమారు పదివేల మంది తల సేమియా మేజర్ తో పుడుతున్నారని, అలాంటివారు జీవితాంతం నిరంతర రక్తమార్పిడి, మందులను వాడవలసిందేనని అన్నారు. తల సేమియా చిన్నారులకు రెడ్ క్రాస్ సొసైటీ అండగా ఉంటుందని కృష్ణారెడ్డి అన్నారు. ఈరోజు తల సేమియా స్క్రీనింగ్ క్యాంపుకు హాజరైన తల సేమియా చిన్నారులకు వారి తల్లిదండ్రులకు150 మందికి భోజనాన్ని ఏర్పాటు చేసిన మానవత విద్యా నిధి కమిటీ చైర్మన్ ఆలపాటి నాగేశ్వరరావుకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నపిల్లల వైద్యుడు డాక్టర్ జె వి ప్రసాద్ రెడ్డి, డాక్టర్ స్పందన, మానవత విద్యానిధి కమిటీ చైర్మన్ అలపాటి నాగేశ్వరరావు, ఆలపాటి వెంకట లక్ష్మీ ప్రసన్న, లావేటి శ్రీను, పి ఆర్ ఓ కేవి రమణ, విజయవాడ రెయిన్ బో ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సాధారణ ఎన్నికలలో సెయింట్ జోసెఫ్ కళాశాల ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛంద సేవలు



జనసముద్రం న్యూస్, జ్ఞానపురం, విశాఖపట్నం,15మేఆంధ్రప్రదేశ్‌లో 13 మే 2024న జరిగిన సార్వత్రిక ఎన్నికలలో, రాష్ట్రవ్యాప్తంగా అనేక పోలింగ్ స్టేషన్‌లలో ఎన్ఎస్ఎస్ వాలంటీర్ల స్వచ్ఛంద సేవలను ప్రభుత్వం ఉపయోగించుకుంది. ఇందులో భాగంగా విశాఖపట్నంలోని సెయింట్ జోసెఫ్ మహిళా కళాశాలకు చెందిన ఎంపికైన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు సిటీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోలీస్ సహకారంతో దక్షిణ నియోజకవర్గంలోని వివిధ పోలింగ్ స్టేషన్‌లలో తమ సేవలను అందించారు. కళాశాల ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ కె. మాణిక్య కుమారి ఈ ప్రక్రియను సమన్వయం చేశారు. డిప్యూటీ కమీషనర్ ఆఫ్ పోలీస్ శ్రీ. మోసెస్ పాల్, మరియు జోన్ %××% ట్రాఫిక్ పోలీస్ సిసి, ఆంధ్రా యూనివర్సిటీ ఇంజినీరింగ్ కళాశాల ఎన్నికల శిబిరంలో, ఎన్నికల రోజుకు ఒక రోజు ముందు విద్యార్థులకు ఎన్నికల ప్రక్రియలో వారి పాత్ర గురించి శిక్షణ మరియు సూచనలు అందించారు. దక్షిణ నియోజకవర్గంలో, ఒక్కో విద్యార్థికి ఒక్కో పోలింగ్ బూత్‌ను కేటాయించారు. ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు ఓటరు లైన్ల నిర్వహణ, విధుల్లో ఉన్న పోలీసులకు సహాయం చేయడం, ఓటు వేసేటప్పుడు ఇవిఎంలను ఎలా ఉపయోగించాలో ఓటర్లకు అవగాహన కల్పించడం, ట్రాఫిక్‌ను నియంత్రించడం, ఓటర్లను వారికి కేటాయించిన పోలింగ్ బూత్‌లకు చేరుకోవడానికి మార్గనిర్దేశం చేయడం, వృద్ధులు మరియు శారీరక వికలాంగులకు పోలింగ్ బూత్‌కు చేరుకోవడానికి సహాయం చేయడంలో తమ సేవలను అందించారు. ఓటర్ హెల్ప్‌డెస్క్ సహాయానికి హాజరయ్యారు మరియు పోలీసు అధికారులతో పాటు శాంతిభద్రతలను పరిరక్షించారు. కొంతమంది విద్యార్థులు ఉత్తర మరియు పశ్చిమ నియోజకవర్గాలలో కూడా పనిచేశారు. ఎయు ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రొఫెసర్ హరనాథ్ మరియు కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ షైజీ పిడి ఎన్నికలను సజావుగా నిర్వహించడంలో నిస్వార్థంగా స్వచ్ఛంద సేవలందించిన ఎన్ఎస్ఎస్ వాలంటీర్లను మరియు ప్రోగ్రామ్ ఆఫీసర్ డాక్టర్ మాణిక్య కుమారిని అభినందించారు.



## పెన్షనర్ 80వ పుట్టినరోజు

## బీద కుటుంబమునకు నిత్యావసరం సరుకులు అందజేత

జన సముద్రం ప్రతినిధి దేవరకొండ మే:15 స్థానిక తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం సినీయర్ సభ్యులు వనం రాములు రిటైర్డ్ ఆఫీస్ సబార్డినేట్ తన 80వ పుట్టినరోజు సందర్బంగా దేవరకొండ ఖిల్లా బజారులోని బీధ కుటుంబం కీ. శే చాకలి నిరంజన్ భార్యకు 25 కిలోల బియ్యం, నిత్యావసరం సరుకులు అందజేసినారు అని రిటైర్డ్ ఉద్యోగుల సంఘం అధ్యక్ష, కార్యదర్శి తాడిశెట్టి నరసింహ, అంకం చంద్రమౌళి తెలిపినారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ మా పెన్షనర్స్ పుట్టినరోజు, పెళ్లిరోజు, పిల్లల పుట్టినరోజుల సమయంలో బీదలకు సహాయం చేయడం మంచి విషయంఅని అన్నారు. దాత వనం రాములు మాట్లాడుతూ మా పెన్షనర్స్ సంఘం సమాజాసేవ కార్యక్రమంలో మమ్ములను భాగస్వాములుగా చేయడం ఆనందాన్ని ఇస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో దాత కుమారుడు వనం బుచ్చయ్య ఆడిటర్, కోశాధికారి పంగునూరు లింగయ్య, ప్రచార కార్యదర్శి పగిడిమర్రి సత్యమూర్తి,జంపాల యాదగిరి ముసిని వీరయ్య పాలుగోన్నారు.



## ఈవీఎం బాక్సులు భద్రత దగ్గరకు

## అకస్మాత్తుగా తనిఖీ చేసిన ఎస్పీ మేరీ ప్రశాంతి

జనసముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15

ది 13.05.2024 వ తేదీనాడు జరిగిన సార్వత్రికల ఎన్నికల అనంతరం ఈవీఎం ఈవీఎం ప్యాడ్ లను ఏలూరు సి ఆర్ ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ఈవీఎం బాక్స్ లు ఏలూరు జిల్లాలో ఉన్న ఎం. పి %ఒ% అసెంబ్లీ నియోజకవర్గలకు చెందిన ఈవీఎం బాక్స్ లు భద్రపరిచి మూడు అంచుల భద్రత కల్పించిన నేపథ్యంలోలిఈరోజు అనగా 15.05. 2024వ తేదీ నాడు ఏలూరు జిల్లా ఎస్పీ శ్రీమతి మేరీ ప్రశాంతి ఐపీఎస్ వారు ఈవీఎం స్ట్రాంగ్ రూములో వద్ద భద్రత ను ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించినారు.ఈ సందర్భంగా ఈవీఎం స్ట్రాంగ్ రూముల వద్ద భద్రతను నిర్వహిస్తున్న ఉద్యోగులకు ఉద్యోగ నిర్వహణలో అలసత్వం వహించకుండా అప్రమత్తతో ఉండాలని అలాగే స్ట్రాంగ్ రూముల వద్ద ఏర్పాటుచేసిన సీసీ కెమెరాలు యొక్క పనితీరుల గురించి అధికారులకు తగిన సూచనలు మరియు సలహాలు ఆదేశాలు ఇచ్చినారు.ఎస్పీ తో పాటుగా డిటిసి డిఎస్పీకే ప్రభాకర్ రావు ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వరరావు 3 టౌన్ ఇన్చార్జ్ ఇన్స్పెక్టర్ కే శ్రీనివాసరావు ఏలూరు సిసిఎస్ ఇన్స్పెక్టర్ సిహెచ్ మురళీకృష్ణ పోలీస్ అధికారులు పాల్గొన్నారు



## అభిమానుల తాకిడితో

## సందడిగా మారిన చింతమనేని కార్యాలయం

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15పెదవేగి,మే15: గడచిన 5ఏళ్ళ పాటు అవినీతి అక్రమాలు, ప్రశ్నిస్తే దాడులు చేయటమే లక్ష్యంగా సాగిన వైసిపి పాలనలో ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న తమ జీవితాల్లో తాజాగా ఆనందాలు వెల్లివిరుస్తున్నాయనీ పలువురు దెందులూరు నియోజకవర్గ ప్రజలు తెలిపారు. దుగ్గిరాలలోని నియోజకవర్గ కార్యాలయంలో బుధవారం ఉదయం నియోజకవర్గంలోని పలు గ్రామాల నుంచి వచ్చిన నాయకులు, కార్యకర్తలు ప్రజలు మర్యాదపూర్వకంగా కలిసి పుష్ప గుచ్ఛాలు అందించారు. ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో దెందులూరు నియోజక వర్గంలోని పెదవేగి, పెదపాడు, దెందులూరు సహా ఏలూరు రూరల్ మండలాల్లోని అన్ని గ్రామాల్లో టిడిపి కూటమి అభ్యర్థిగా బరిలోకి దిగిన చింతమనేని ప్రభాకర్ కు భారీ సంఖ్యలో ఓటర్లంత తరలి వచ్చి అండగా నిలిచారని వారు తెలిపారు..ఈ సందర్భంగా చింతమనేని ప్రభాకర్ ప్రతి ఒక్కరినీ ఎంతో ఆప్యాయంగా పలకరిస్తూ ఎన్నికల వేళ కృషి చేసిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. నియోజక వర్గంలోని ప్రతి కుటుంబానికి ఒక పెద్ద కొడుకుగా తాను ఎల్లప్పుడూ అండగా ఉంటానని చింతమనేని ప్రభాకర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




## యువకులను కాపాడిన 108 సిబ్బంది

బోనకల్, మధిర నియోజకవర్గం, ఖమ్మం జిల్లా, జనసముద్రం న్యూస్, మే 15 :- బుధవారం బోనకల్ - ముష్టికుంట ఎన్ఎస్పీ కెనాల్ బ్రిడ్జి దగ్గర జరిగిన కారు ప్రమాదంలో మంటలు వ్యాపించిన ప్రాణాలకు సైతం తెగించి కారు డోర్లను తెరిచి, ఇద్దరి యువకులను కాపాడిన 108 సిబ్బంది పైలట్.కాలసాని వెంకటరావు, టెక్నీషియన్.మాతిపోగు రామకృష్ణ లకు ప్రయాణికులు, ప్రజలు హృదయపూర్వక అభినందనలు తెలియజేశారు.



## ప్రశాంత వాతావరణంలో పోలింగ్.నిర్వహించిన జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్ కు అభినందనలు తెలిపిన మానవత ఏలూరు యూనిట్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15 ఏలూరు, మే, 15...ఏలూరు జిల్లాలో 2024 సార్వత్రిక ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగిన సందర్భంగా మానవత ఏలూరు యూనిట్ వారు కలెక్టరేట్ లోని కలెక్టర్ ఛాంబర్ లో బుధవారం జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ ను కలిసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా మానవత ఏలూరు యూనిట్ అధ్యక్షుడు మేతర అజేయ్ బాబు మాట్లాడుతూ ఏలూరు జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ప్రారంభం నుంచి జిల్లా అంతటా ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షిస్తూ జిల్లా యంత్రాంగాన్ని అప్రమత్తంచేసి ప్రభుత్వ అధికారులకు ఎన్నికల నిర్వహణ అంశాలపై మార్గదర్శకాలను ఇస్తూ పోలింగ్ రోజున ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు, పొరపాట్లు జరుగకుండా తగు జాగ్రత్తతో మంచి ప్రశాంత వాతావరణంలో ఎన్నికల సజావుగా నిర్వహించినందుకు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ వారికి మానవత ఏలూరు యూనిట్ వారు అభినందనలు తెలియజేసినట్లు చెప్పారు. అభినందనలు తెలిపిన వారిలో మానవత ఏలూరు యూనిట్ రీజనల్ చైర్మన్ పోలవరపు దేవ రత్నాకరరావు , యూనిట్ చైర్ పర్సన్ అడుగుమిల్ల నిర్మల , సభ్యులు అల్లూరి మోహిని, మేడికొండ పద్మజ, డి. భారతి, వై. విష్ణు, అగ్గాల కోహాదిం తదితరులు ఉన్నారు.



## జిల్లాలో జూన్, 6వ తేదీ వరకు 144వ సెక్షన్ పొడిగింపు-జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్

జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15 ఏలూరు, మే, 15 : జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ముగిసే వరకు అనగా జూన్, 6వ తేదీ వరకు 144 వ సెక్షన్ అమలులో ఉంటుందని జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ చెప్పారు. జిల్లాలో సార్వత్రిక ఎన్నికలు ముగిసిన అనంతరం కొన్ని ప్రాంతాలలో శాంతి భద్రతలకు అవాంతరం కలిగే అవకాశం ఉన్నందున సందర్భంగా ఈనెల క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ 1973 లోని 144 సెక్షన్ కింద అధికారాలను అమలు చేస్తూ 14వ తేదీ వరకు ఉన్న 144 సెక్షన్ ను జిల్లాలో ఎన్నికల ప్రక్రియ ముగియనున్న జూన్, 6వ తేదీ వరకు పొడిగించడం జరిగిందన్నారు. జిల్లాలో 144వ సెక్షన్ అమలు సమయంలో చట్టవిరుద్ధమైన సమావేశాలు, బహిరంగా సభలు, ర్యాలీలు నిర్వహించడం నిషేదమన్నారు. ప్రజలు గుంపులు గుంపులుగా, 5గురు కంటే ఎక్కువగా ఉంటే చట్టపరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ప్రజలు ఆయుధాలు,తుపాకిలు, పదునైన వెపన్లు, లాఠీలు, కర్రలు,రాళ్లు వంటివి వెంట తీసుకువెళ్లడం, ప్రదర్శించడం నిషేధమని ఆయన స్పష్టం చేశార

## ఏలూరు నియోజకవర్గ ఓటర్లకు కృతజ్ఞతలు

## సిపిఐ ఏలూరు నియోజకవర్గ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా. రిపోర్టర్ మే 15 ఏలూరు: ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వేసవి ఎండను లెక్కచేయకుండా అర్ధరాత్రి వరకూ క్యూలోనిలబడి ఓటు వేసిన ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ ఓటర్లకు ఇండియా కూటమి, సిపిఐ అభ్యర్థి బండి వెంకటేశ్వరరావు బుధవారం ఒక ప్రకటనలో కృతజ్ఞతలు తెలిపారు. ఏలూరు అసెంబ్లీ నియోజ కవర్గ ంలో తనకు ఓటేసిన ప్రజలకు ,శ్రేయోభిలాషులకు ఎన్ని కల్లో పనిచేసిన కార్యకర్తలు, నాయకులకు ఆయన అభినందనలు తెలిపారు. ప్రత్యేకించి రాజ్యాంగ పరిరక్షణ కోసం ప్రజల తరుపుననిరంతరాయంగా పనిచేసిన ప్రజా సంఘాల నాయకులకు ధన్యవాదాలు తెలిపారు. సిపిఐ జాతీయ కార్యదర్శి కె నారాయణ, రాష్ట్ర కార్యదర్శి కె రామకృష్ణ, జాతీయ కార్యవర్గ సభ్యురాలు అక్కినేని వనజ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్, సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, తో పాటు సిపిఐ శ్రేణులు, రోడ్డు షో లో పాల్గొని ఓటర్లను చైతన్యవంతం చేసి, తనకు ఓట్లు పడేవిధంగా కృషి చేసినందుకు ధన్యవాదాలన్నారు. ఎన్నికల ప్రచారంలో అహోరాత్రులు పనిచేశారని వారికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నానన్నారు. వివిధ రూపాల్లో మద్దతిచ్చిన సిపిఎం, కాంగ్రెస్, అమ్ అద్మీ, భారత్ బచావో పార్టీలకు ధన్యవాదాలు తెలిపారు. లౌకికతత్వపరిరక్షణ కోసం ఎన్నికల్లో పనిచేసిన వివిధ ప్రజా సంఘాలు ప్రత్యేకించి చైతన్య వేదిక, రాజ్యాంగం పరిరక్షణ వేదిక, కార్మిక,రైతు, యువజన, విద్యార్థి, మహిళ, సామాజిక రంగాలకు, తనకు మద్దతు ఇచ్చిన ఇతరసంఘాల నాయకులకు, సోషల్ మీడియా, జర్నలిస్టులకు ధనవ్యాదాలు తెలిపారు.ఎన్నికల్లో తీర్పు ఎలా ఉన్నప్పటికీ రాష్ట్ర ప్రజల తరుపున సిపిఐ నిరంతరాయంగా నిలబడి భవిష్యత్ లో కూడా పోరాడుతుందని బండి వెంకటేశ్వరరావు తెలిపారు.

## బోనకల్ దగ్గర రోడ్డు ప్రమాదం



బోనకల్, మధిర నియోజకవర్గం, జనసముద్రం న్యూస్, ఖమ్మం జిల్లా, మే 15 :- బుధవారం బోనకల్ - ముష్టి కుంట్ల గ్రామాల మధ్య ప్రధాన రహ దారిపై కారు ప్రమాదం జరిగింది. ఈ ప్రమాదంలో వృద్ధులు మృతి చెందారు. ప్రమాదం జరగటంతో కారులో మంటలు వ్యాపించాయి రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులు, 108 సిబ్బంది గమనించి వాళ్ళను కారు నుంచి బయటకు తీయడం జరిగింది. ఆ ప్రమాదంలో మధిర పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు రిటైర్ జూనియర్ కాలేజ్ ప్రిన్సిపాల్ కొత్తూరు సత్యనారాయణ (85) అతని భార్య రుక్మిణి (80) కారు ప్రమాదంలో మృతి చెందినరు. కారు డ్రైవర్ కు మరొకరికి తీవ్ర గాయాలు, కారు మంటల్లో పూర్తిగా కాలిపోయింది. బోనకల్ ఎస్సై మధుబాబు విచారణ నిర్వహించి వృద్ధుల మృతదేహాలు మధిర తరలించారు.

# ప్రెస్ మీట్ నోట్ కేంద్ర ప్రభుత్వం, అదానీ గంగవరం పోర్టు యాజమాన్యాలు

### విశాఖ స్టీల్ ప్రైవేటీకరణకు చేస్తున్న కుట్రలను ప్రజలు వ్యతిరేకించాలి

### సిఐటియు పిలుపు




జనసముద్రం న్యూస్,జగదాంబ జంక్షన్,విశాఖపట్నం, 15మే అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం వైఫల్యం వల్ల గంగవరం పోర్టు గత 25 రోజుల నుండి స్తంభించింది. పోర్టు కార్మికుల సమస్యలను పరిష్కరించకుండా యాజమాన్యం జాప్యం చేస్తున్నది. గత 15 సంవత్సరాలుగా పనిచేస్తున్న పర్మినెంట్ కార్మికులందరకూ బేసిక్ కేవలం రూ?3400/%-%లు మాత్రమే. నైపుణ్యం గల పోర్టు ఆపరేషన్, మెకానిక్, ఎలక్ట్రిషన్స్ కూడా నెలకు రూ? 17000/%-%లు మాత్రమే చెల్లిస్తున్నారు. బోనస్ చట్టప్రకారం చెల్లించడం లేదు. గంగవరం పోర్టు కార్మికుల సమస్యలు తక్షణం పరిష్కరించాలని మే 3వ తేదీన ఆంధ్రప్రదేశ్ హైకోర్టు ఇచ్చిన ఉత్తర్వులను కూడా అదానీ పోర్టు యాజమాన్యం అమలు చేయలేదు. గంగవరం పోర్టు కార్మికులు ఏప్రిల్ 30వ తేదీ నుండి డ్యూటీలో చేరడానికి సిద్దపడినా గంగవరం పోర్టు యాజమాన్యం కార్మికులను నేటికీ డ్యూటీలోకి చేర్చుకోలేదు. అయినా కేంద్ర ప్రభుత్వం అదానీ పోర్టుపై ఎటువంటి చర్యలు తీసుకోలేదు. కేంద్ర బిజెపి ప్రభుత్వం, అదానీ గంగవరం పోర్టు యాజమాన్యం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికి కుట్రచేస్తున్నారు.విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు గంగవరం పోర్టుకు మధ్య గోడమాత్రమే ఉంది. విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు చెందిన 2.5లక్షల టన్నుల కోకెన్ కోల్‌ను స్టీల్‌ప్లాంట్‌కు పంపకుండా గంగవరం పోర్టులోనే నిలిపివేసింది. కోక్‌ఓవెన్ డిపార్టుమెంట్‌లో రోజుకు 400 హీట్లు జరగాల్సిన ఉత్పత్తి కోకింగ్ కోల్ సరఫరా కానందున వంద హీట్లకు పడిపోయింది. కోక్‌ఓవెన్ బ్యాటరీలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. కేంద్ర బిజెపి ప్రభుత్వం అదానీలు కలిసి విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను దెబ్బతీయడానికి కుట్ర చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నూరుశాతం విశాఖ స్టీల్ వాటాను అమ్మాలన్న నిర్ణయం కార్మికుల పోరాటంతో ఆగిపోయింది. దొడ్డిదారిన విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేట్‌కు అమ్మడానికి ఈ కుట్ర సాగుతున్నది. గంగవరం పోర్టు విశాఖ స్టీల్‌ప్లాంట్‌కోసం నిర్మించబడిరది. కానీ, గంగవరం పోర్టును ప్రైవేట్ యాజమాన్యానికి అప్పగించడం వలన నేడు విశాఖ స్టీల్ కష్టాల్లోకి నెట్టబడిరది. గంగవరం పోర్టును విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు స్వాధీనం చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది.మే 3న ఎపి హైకోర్టు గంగవరం పోర్టు కార్మికుల సమస్యలను పరిష్కరించాలని యాజమాన్యాన్ని ఆదేశించింది. అలాగే విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు కోకింగ్ కోల్ వెంటనే సరఫరా చేయాలని మధ్యంతర ఉత్తర్వులు హైకోర్టు స్పష్టంచేసింది. అయినా గంగవరం పోర్టు యాజమాన్యం హైకోర్టు ఉత్తర్వులను నేటికీ అమలు చేయలేదు. హైకోర్టు ఉత్తర్వులను తక్షణం అమలు చేయాలని సిఐటియు డిమాండ్ చేస్తున్నది. గంగవరం పోర్టును విశాఖ స్టీల్‌ప్లాంట్‌కు అప్పగించాలి. అప్పుడే భవిష్యత్‌లో ఇటువంటి సమస్యలు లేకుండా స్టీల్‌ప్లాంట్ నడుస్తుందని సిఐటియు భావిస్తున్నది.బుధవారం జగదాంబ వద్ద సిఐటియు జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.హెచ్.నర్సింగరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి.కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు కె.ఎం.కుమార్ మంగళంలు పాల్గొన్నారు.

# ఏలూరు ఎంపీ కావూరి లావణ్య ఎమ్మెల్యే నిలబడ్డ వా రూవారే ఖర్చు పెట్టుకోవాలి



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15 కాంగ్రెస్ పార్టీ తరపున ఏలూరు ఎంపీగా పోటీ చేసిన కావూరు లావణ్య ఎమ్మెల్యే తరపున పోటీ చేసిన అసెంబ్లీ అభ్యర్థులపై నిరూపించిలేని నిందారోపణలు చేయడం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నామని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రాజనాల రామ్మోహన్ రావు హితవు పలికారు. జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం విలేకరులు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ్మోహన్ రావు మాట్లాడుతూ ఏపిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి ఆదేశాల ప్రకారం అందర్నీ కలుపుకొని అసెంబ్లీ పార్లమెంట్ నియోజకవర్గాలలో పనిచేస్తామని మాటిచ్చామని, అయితే ఎంపీ అభ్యర్థి అయిన కావూరు లావణ్య డబ్బులు డిమాండ్ చేశారని, కోట్ల రూపాయలు అడిగినట్లు నాపైన, అసెంబ్లీ అభ్యర్థులపై ఆరోపణలు చేయడం, ఎవరూ సహకరించలేదని ఆరోపణ చేయడం అవాస్తవమని ఖండించారు. అయితే ఎన్నికల ప్రచారాల్లో భాగంగా అభ్యర్థికి ముందస్తు సమాచారం ఇవ్వకుండా నియోజకవర్గంలోకి ఆమె వచ్చి తనతో సహకరించలేదని చెప్పటం విడ్డూరమ న్నారు. ఈసమావేశంలో చింతలపూడి శాసనసభ్యులు కాంగ్రెస్ అభ్యర్థి ఉన్నమట్ల ఎలిజా మాట్లాడుతూ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య తనపై చేసిన ఆరోపణలలో వాస్తవం లేదని ఎవరికి సమాచారం ఇవ్వకుండా ఆమె ఒక్కరే ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నట్లు గొప్పలు చెప్పడం తగదని అన్నారు. ఎమ్మెల్యేగా పోటీ చేసిన అభ్యర్థులకు ఏమాత్రం సహకరించలేదని నేరుగా అభ్యర్థులతో ఎప్పుడు ఆమె మాట్లాడలేదని ఆమెతో మాట్లాడాలంటే ఆమె పిఏనే సమాధానం చెప్తారని, ఆమె ఎంపీగా గెలిచిపోయినట్లు ఆమె ఉన్నత స్థానంలో ఉన్నట్లు అందరు కిందిస్థాయిలో ఉన్నట్లు ఆమె వ్యవహార శైలి ఉండేదని దుయ్యబట్టారు ఇకనైనా ఆమె పద్ధతి మార్చుకోవాలని, ఆమె ఎమ్మెల్యే అభ్యర్థు లకు ఒక పైసా కూడా ఇవ్వకుండా ఇచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదన్నారు. ఆమె ఫోటో లేకుండా కరపత్రాలు కానీ పోస్టర్లు కానీ ముద్రించలేదని ఆమె ఫోటోతో పాటు ఆమెకు కూడా ఓటు వేయమని ప్రచారం నిర్వహించిన వాస్తవం తెలుసుకోవా లన్నారు. ఆమె చేసిన ఆరోపణల పట్ల ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నామని హితవు పలికారు. ఆమెపై కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ సంఘానికి, పిసిసి అధ్యక్షురాలికి ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. దెందులూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి మాట్లాడుతూ తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించేందుకు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య కోటి రూపాయలు బేరసారాలు చేసిన మాట వాస్తవమని సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో మాట్లాడి ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని అందుకు కోటి రూపాయల నజరానాగా ఇవ్వాలని లావణ్య అడిగిన మాట వాస్తవమని నరసింహమూర్తి తెలిపారు. దానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య మంగళవారం విలేకరుల సమా వేశంలో చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని నరసింహమూర్తి ఖండించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన ఆమె ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదని పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహ రించడం సరికాదని హితవు పలికారు. ఆమెపై జిల్లా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఎటువంటి అనుభవం లేకుండా నాలుగు నెలల ముందు వచ్చి 30 ఏళ్ల అనుభవాన్ని ప్రశ్నించడం ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నామని నరసింహమూర్తి విమర్శించారు. ఆమె ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఎన్నికల్లో ఏ నియోజకవర్గంలో కూడా ఆమె ఏజెంట్లను కూడా నియమించుకోలేదని, రాజకీయ అనుభవం లేక పార్టీ నాయకుల పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు వారి ఖర్చులను వారే భరాయించుకొని ఎంపీ అభ్యర్థికి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఆమె ఎవరికి ఒక రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని డబ్బులు ఇవ్వకుండా ఇచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. తనకు ఎమ్మెల్యే టికెట్ ఇప్పించేందుకు ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య కోటి రూపాయలు బేరసారాలు చేసిన మాట వాస్తవమని దెందులూరు కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి ఆలపాటి నరసింహమూర్తి సంచలన ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానంతో మాట్లాడి ఎమ్మెల్యే టికెట్ ఇప్పిస్తానని అందుకు కోటి రూపాయల నజరానాగా ఇవ్వాలని లావణ్య అడిగిన మాట వాస్తవమని నరసింహమూర్తి తెలిపారు. దానికి సంబంధించిన అన్ని ఆధారాలు తమ వద్ద ఉన్నాయని తెలిపారు.జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో బుధవారం ఉదయం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఈ ఆరోపణలు చేశారు. కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి కావూరి లావణ్య మంగళవారం విలేకరుల సమా వేశంలో చేసిన ఆరోపణలు పూర్తిగా అవాస్తమని నరసింహమూర్తి ఖండించారు. సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకుల పైన ఆమె ఇష్టం వచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదని పార్టీ ప్రతిష్టను దిగజార్చే విధంగా వ్యవహ రించడం సరికాదని హితవు పలికారు. ఆమెపై జిల్లా పార్టీ క్రమశిక్షణ చర్యలు తీసుకోవాలని, ఆమెను పార్టీ నుంచి సస్పెండ్ చేయాలని పిసిసి అధ్యక్షురాలు షర్మిలకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. రాజకీయాల్లో ఎటువంటి అనుభవం లేకుండా నాలుగు నెలల ముందు వచ్చి 30 ఏళ్ల అనుభవాన్ని ప్రశ్నించడం ఆమె విజ్ఞతకే వదిలి వేస్తున్నామని నరసింహమూర్తి విమర్శించారు. ఆమె ఇష్టం వచ్చినట్లు మాట్లాడితే ఊరుకునేది లేదని, ఎన్నికల్లో ఏ నియోజకవర్గంలో కూడా ఆమె ఏజెంట్లను కూడా నియమించుకోలేదని, రాజకీయ అనుభవం లేక పార్టీ నాయకుల పై తప్పుడు ఆరోపణ చేస్తున్నారని మండిపడ్డారు. కాంగ్రెస్ పార్టీ తరపున పోటీ చేసిన ఎమ్మెల్యే అభ్యర్థులు వారి ఖర్చులను వారే భరాయించుకొని ఎంపీ అభ్యర్థికి ఓట్లు వేయాలని ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు. ఆమె ఎవరికి ఒక రూపాయి ఇచ్చిన పాపాన పోలేదని డబ్బులు ఇవ్వకుండా ఇచ్చినట్లు ఆరోపణలు చేయడం తగదని హితవు పలికారు. ఈకార్యక్రమంలో ఉంగుటూరు నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి హరికుమార్, కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫలితమిచ్చిన స్వీప్ కార్యకమాలు

### పోస్టల్ బ్యాలెట్ తో కలిసి 84.82 శాతం పోలింగ్ నమోదు

### ఏలూరు నగరంతోపాటు జిల్లాలో 2019 సార్వత్రిక ఎన్నికల రికార్డును అధికమించిన పోలింగ్ శాతం



జన సముద్రం న్యూస్ ఏలూరు జిల్లా టౌన్ రిపోర్టర్ మే 15ఏలూరు, మే, 15... ఏలూరు జిల్లాలో నిర్వహించిన ఓటరు అవగాహన చైతన్య కార్యక్రమాలు(స్వీప్) ఈనెల 13న జరిగిన సార్వత్రిక ఎన్నికల పోలింగ్ లో ఓటింగ్ శాతాన్ని గణనీయంగా పెంచేందుకు దోహదం చేశాయి. 2019 సాధారణ ఎన్నికల్లో రాష్ట్రంలో 79.77 శాతం పోలింగ్ శాతం నమోదు కాగా ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లాలో భాగంగా ఉన్న ప్రస్తుత ఏలూరు జిల్లాలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లో 83.67 ఓటింగ్ శాతం నమోదు కాగా ప్రస్తుత ఎన్నికల్లో తుది గణాంకాలు సంకలన పూర్తయ్యేసరికి పోస్టల్ బ్యాలెట్ తో కలిసి దాదాపు 84.82 శాతంకు ఓటింగ్ పెరిగింది. ప్రజా భాగస్వామికతో ఏలూరు జిల్లాలో విస్తృతంగా నిర్వహించిన స్వీప్ కార్యక్రమాలు ఇందుకు దోహదం చేశాయి. జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ 2019 సార్వత్రిక ఎన్నికల పోలింగ్ శాతం దృష్టిలో ఉంచుకొని ఈఎన్నికల్లో పోలింగ్ శాతం పెంచే లక్ష్యంగా జిల్లాలో 90 రోజులు నిర్విరామంగా ఓటరు అవగాహన కార్యక్రమాలు అమలు చేసే భాగంగా ఓటర్స్ టర్నౌట్ ఇప్లిమెంటేషన్ ప్రణాళికను ఆమోదించి స్వీప్ నోడల్ ఆఫీసరుగా జిల్లా గ్రామ పంచాయితీ అధికారి తూతిక శ్రీనివాస్ విశ్వనాధ్ ను నియమించి కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షించారు. కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ఆదేశాలు మేరకు జిల్లాలో విస్తృతంగా స్వీప్ కార్యక్రమాలు అమలు చేసి జిల్లాలోని 7 నియోజవర్గాల్లో ఓటర్లలో చైతన్య అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరిగింది. దానిలో బాగంగా అర్హులైన వారందరిని ఓటర్లుగా నమోదు కావడంతోపాటు ఓటుహక్కు ప్రాధాన్యతను గుర్తించి బాధ్యతగా వినియోగించుకునేలా చేతన్య పరిచాయి. దీనిలో బాగంగా గిరిజన మరియు గ్రామీణప్రాంత ఓటర్లలో చునవ్ పాఠశాల, బూత్ లెవల్ లలో బూత్ లెవల్ అసోషియేషన్ గ్రూపులు ఏర్పాటు, కశాశాల విద్యార్థులతో క్యాంపస్ అంబసిడర్లు ఏర్పాటుచేసి లెటరసి క్యాంపులు విస్తృతంగా ఏర్పాటు చేయడం, పట్టణ ప్రాంతాల్లోని అవగాహన సదస్సులు, మహిళా సంఘాల వారితో చర్చావేదికలు అలాగే మొదటిసారిగా ఓటుహక్కు నమోదుచేసుకున్న ఓటర్లతో ముఖాముఖి కార్యక్రమాలు, ప్రయాణికులతో రద్దీగావున్న బస్సుకాంప్లెక్స్ లలో ఆరు అడుగుల నమూనా ఈవిఎంల ఏర్పాటు, అమ్మ పిలుస్తుంది ఓటుహక్కు వినియోగించుకోండని ఇతర రాష్ట్రాల్లో వున్న జిల్లా ఓటర్లను పోలింగ్ రోజున రప్పించి ఓటు వేయించాలనే ప్రత్యేక ఆహ్వాన పత్రిక ద్వారా పిలుపు జిల్లాలో పోలింగ్ శాతం పెరగడానికి దోహద పడింది. భారత ఎన్నికల సంఘం ప్రత్యేకంగా సూచించిన చునావ్ కా పర్వ్ దేశ్ గా గర్వ్, నతింగ్ లైక్ ఓటింగ్, ఐఓట్ ఫర్ షూర్ ఓటర్ల సందేశాలను పట్టణాల్లో, గ్రామాల్లో, మైకులు పెట్టి వినిపించడం, 547 గ్రామ పంచాయితీల్లో కళాజాత కార్యక్రమాల ద్వారా ఓటర్లను ఉత్సాహపరచడం, అలాగే ఎలక్ట్రానికి ఓటింగ్ యంత్రాల మీద అవగాహన కల్పించడం, సంతకాల సేకరణ, కరపత్రాల పంపిణీ, ఓటుహక్కు వినియోగంపై ఇంటింటి ప్రచారం, పట్టణ గ్రామీణ ప్రాంతాల్లో సి-విజిల్, దివ్యాంగులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన సాక్ష్యం యాప్, 1950 టోల్ ఫ్రీ నెంబరు వినియోగంపై భారీస్థాయిలో హోర్డింగ్ ల ఏర్పాటు, జిల్లాలోని 7 నియోజకవర్గాల్లో మోడల్ పోలింగ్ స్టేషన్లు ఏర్పాటు చేసి పోలింగ్ ప్రక్రియపై ఓటర్లకు అవగాహన కల్పించడం, నియోజకవర్గాల పరిధిలో ఎల్ ఇడి స్క్రీన్ల ద్వారా డిజిటల్ ప్రదర్శనలు నిర్వహించడం, శివరాత్రి పర్వదినాన్న రికార్డుస్థాయిలో 8 లక్షల మందికి కరపత్రాలు పంపిణీ చేసి అవగాహన కల్పించడం, వృద్ధాశ్రమాల్లో 'హోం ఓటింగ్' మీద అవగాహన కల్పించడం, అన్ని నియోజకవర్గాల్లో పోలీస్ కవాతులు నిర్వహించి ఓటర్లలో అభద్రతా భావన తొలగించి విశ్వాసం కల్పించడం వంటి కార్యక్రమాలు జిల్లాలో పోలింగ్ శాతం పెంచడానికి దోహదం చేశాయి. ప్రముఖంగా అంధులకు, బధిరులకు, కంపెనీలలో పనిచేసే కార్మికులకు, ఉపాదిహామీ పథకం వేతన దారులకు, పారిశుద్య కార్మికులకు, మాజీ సైనికులకు, పి.వి.టి.జి. గిరిజనులకు, పట్టణ, గ్రామీణ గిరిజన ప్రాంతాల్లో ఉన్న యువతీ,యువకులు, సీనియర్ సిటిజన్లకు, ప్రధానంగా పోలింగ్ కు 48 గంటల ముందు జిల్లా ఎన్నికల అధికారి వె. ప్రసన్న వెంకటేష్ జిల్లాలో వున్న 16 లక్షల 37 వేల 430 మంది ఓటర్లను ఉద్దేశించి రండి. కదిలిరండి.. ఓటు మనహక్కు మాత్రమే కాదు.. మనఅందరి బాధ్యత.. అన్న పిలుపు జిల్లాలో అన్ని సామాజిక మాద్యమాల్లో వైరల్ కావడంతో అధిక సంఖ్యలో ఓటర్లు ఓటుహక్కును వినియోగించుకోవడానికి ప్రముఖంగా దోహద పడింది. స్వీప్ కార్యక్రమాల్లో కళాశాల విద్యార్దులు, మహిళా సంఘాలు, ఉపాధిహామీ కార్మికులు, తదితరులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మానవహారాలు, స్వీప్ సదస్సులు, ర్యాలీలు, సందేశాత్మక సెల్ఫీ పాయింట్లు, ఆరు అడుగుల ఈవిఎంల నమూనా ప్రదర్శన, అఖండజ్యోతి దీపాలంకరణ, తదితర కార్యక్రమాలు జిల్లా ప్రజలను విశేషంగా ఆకట్టుకోవడమే కాకుండా రాష్ట్రస్థాయిలో జిల్లా స్వీప్ కార్యక్రమాలకు మంచి గుర్తింపు వచ్చింది. వివిధ వర్గాల ప్రజల్లో ఓటుహక్కు ప్రదర్శనపై ఆలోచన, ఆచరణ, జాగృతి చేసే విధంగా 547 గ్రామ పంచాయితీల్లో నిర్వహించిన కళాజాత కార్యక్రమాలు, ఎంతో దోహదపడ్డాయి. ఎన్నికలను పర్వదినంగా భావించి ప్రజాస్వామ్యం పట్ల అచంచల విశ్వాసాన్ని చాటుతూ తమ ఓటుహక్కును వినియోగించుకున్నారు.